POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

బదర్
తెలుగు వార పత్రిక
The Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
2
సంచిక
32-33
వార్షిక చందా
300/-రూ॥

www.akhbarbadrqadian.in

10-17 ఆగష్టు 2017, 17-24 జుల్‌ఖాయిదా 1438హి.ఖ, 10-17 జహూర్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

---

**యదార్థమేమనగా ఆమోదితులతో అల్లాహ్ తఆలా వ్యవహారము మిత్రుత్వముగా యుండును.**

**ఒక సారి అతడు వారి దుఆలను ఆమోదించును, మరొకసారి తన ఇష్టమును వారితో ఒప్పించును.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

"ఆమోదితుల అధిక దుఆలు స్వీకరించబడునను విషయము పూర్తిగా నిజమైనదే. దుఆల ఆమోదమే వారి ఒక పెద్ద మహిమగా యుండును. ఏదేని ఒక ఆపద సమయంలో వారి హృదయములో గట్టిగా వ్యాకులత ఏర్పడినప్పుడు ఆ గట్టి వ్యాకులత స్థితిలో వారు తమ దేవుని వైపు దృష్టి సారింతురు. దేవుడు వారి (మాటలను) వినును. అప్పుడు వారి హస్తము దైవ హస్తమగును. దేవుడు ఒక దాగి యున్న నిధి. సంపూర్ణ ఆమోదితుల ద్వారా తన ముఖమును చూపును. అతని ఆమోదితులు ఇబ్బందికి గురి చేయబడినప్పుడే దేవుని సంకేతము బహిర్గతమగును. హద్దులు దాటి వారు ఇబ్బంది పెట్టబడినప్పుడు అల్లాహ్ సంకేతము సమీపములోనే కాక ద్వారమున యున్నదని గ్రహించుము......

ఆమోదితుల ప్రతి దుఆ స్వీకరించబడునను ఆలోచన కూడ పూర్తిగా పొరపాటను విషయమును గుర్తుంచుకోవలెను. యదార్థమేమనగా ఆమోదితులతో అల్లాహ్ తఆలా వ్యవహారము మిత్రుత్వముగా యుండును. ఒక సారి అతడు వారి దుఆలను ఆమోదించును, మరొకసారి తన ఇష్టమును వారితో ఒప్పించును. మిత్రుత్వములో ఇటులనే జరుగునని మీరు చూచెదరు. ఒక్కో సారి ఒక మిత్రుడు తన మిత్రుని మాటను వినును. అతని ఇష్టానుసారము పని చేయును. రెండవ సమయము వచ్చినప్పుడు తన మాటను కూడ అతనితో ఒప్పించును. దీనిని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో సూచించెను. ఒక చోట పవిత్ర ఖుర్‌ఆన్‌లో విశ్వాసుల దుఆల ఆమోదమునకు వాగ్దానము చేయుచు ఇట్లనెను. اُدۡعُوۡنِیۡۤ اَسۡتَجِبۡ لَکُمۡ అనగా మీరు నన్ను అడుగుము నేను మీ దుఆలను ఆమోదింతును. రెండవ చోట తను దింపిన నిర్ణయము పట్ల సంతోషము, రాజీని వ్యక్త పరచవలెనని ఇట్లనెను.

وَلَنَبۡلُوَنَّکُمۡ بِشَیۡءٍ مِّنَ الۡخَوۡفِ وَالۡجُوۡعِ وَنَقۡصٍ مِّنَ
الۡاَمۡوَالِ وَالۡاَنۡفُسِ وَالثَّمَرٰتِ ؕ وَبَشِّرِ الصّٰبِرِیۡنَ۝الَّذِیۡنَ اِذَاۤ
اَصَابَتۡہُمۡ مُّصِیۡبَۃٌ ۙ قَالُوۡۤا اِنَّا لِلّٰہِ وَاِنَّاۤ اِلَیۡہِ رٰجِعُوۡنَ۝

ఈ రెండు సూక్తులను ఒక చోట చదివినచో దుఆల గురించి అల్లాహ్ తాలా సాంప్రదాయము, పోషకుని దాసుని మధ్య గల బంధమును తెలుసుకోవచ్చును.

నేను మరల వ్రాయుటను సమంజసముగా భావించుచున్నాను. ఈ పత్రికలో మూడవ స్థాయి సంపూర్ణ విశ్వాసము, పరిపూర్ణ ప్రేమ గురించి ప్రస్తావించబడినదో అందులోని అధిక విషయములలో ఇతరులు కూడ భాగస్వాములని ఒక అవివేకి భావించకూడదు. ఇతరులకు కూడ స్వప్నములు రావచ్చును. సత్య స్వప్నములు అందవచ్చును. దైవవాణీలు అందును. అలాంటప్పుడు తేడా ఏమున్నది.

ఈ సందేహాల సమాధానము ఏమనగా మేము పదే పదే వ్రాసినాము. మరల మేము చెప్పుచున్నాము. ఆమోదిత, ఆమోదితేతరుల మధ్య చాలా తేడా యున్నది. కొంత మేరకు ఈ పత్రికలో కూడ ప్రస్తావించనైనది. కాని ఆకాశ సంకేతముల పరంగా పవిత్రుని కాంతులలో లీనము చేయబడు, ప్రేమాగ్నితో వారి మానసిక కోరికలను దహనం చేయబడిన దైవామోదితుల తమ ప్రతి స్థాయిలో అనగా ఆచరణ, సంప్రదాయములో ఇతరులను జయింతురు. అసాధారణ రీతిలో దైవ సహాయ, సహాకార సంకేతము అధికంగా వారి కొరకు బహిర్గతమగును. ప్రపంచములో వారికి సాటి ప్రవేశపెట్టే ధైర్యము మరొకరికి యుండదు.

ఆకాశ సంకేతముల నుండి భాగము పొందు వారు మూడు రకాలని మేము ప్రస్తావించినాము. ప్రథమం: తమలో ఎలాంటి పరిణతి లేకున్నను, అల్లాహ్ తాలాతో ఎలాంటి సంబంధము లేకున్నను కేవలం మేధస్సు పరంగా వారికి కొన్ని సత్య స్వప్నములు వచ్చును. నిజమైన సత్యస్వప్నములు అందును. వాటిలో ఎలాంటి ఆమోదిత, ప్రేమపూర్వక లక్షణములుండవు. వాటితో ఎలాంటి ప్రయోజనము వారి ఉనికికి కలుగదు. వేలాది దుష్కార్యులు, దుర్మార్గులు, పాపిస్టులు, నేరస్తులు ఇటువంటి దుర్గంధ స్వప్నములు, సువార్తవాణీలలో భాగస్వాములగుదురు. ఈ స్వప్నములు, సత్యస్వప్నములు అందినను వారి ప్రవర్తన ప్రశంసనీయము కాదు. .... ప్రపంచముతో భయపడినంత దేవునితో భయపడరు. దుర్మార్గులతో దూరముండలేరు. పెద్ద వ్యక్తికి కోపము తెప్పించే అవకాశమున్న ఎటువంటి నిజమైన సాక్ష్యము ఇవ్వలేరు. ధార్మిక విషయములలో అతి అలసత్వము, బద్ధకము వారిలో యుండును. ప్రపంచ సుఖ, దుఃఖాలలో దివారాత్రులు మునిగితేలుదురు. ఉద్ధేశపూర్వకముగా అబద్ధమును బలపరతురు. సత్యమును వీడుదురు. అడుగడుగున అవినీతికి పాల్పడుదురు. వీరిలో కొందరు ఒక అడుగు ముందుకేసి పాపములు, నేరముల నుండి దూరముండరు. ప్రపంచమును సంపాదించుటకు ప్రతి అక్రమ పని చేయుదురు. కొందరి ప్రవర్తన స్థితి కూడ చాలా దుష్టముగా యుండును. నిరాశ, లోభితనము, గర్వము, అహంకార విగ్రహములుగా యుందురు. తుచ్ఛ పనులు చేయుదురు. వివిధ సిగ్గుమాలిన దుష్టత్వములు వారిలో యుండును. విచిత్రమేమనగా వారిలో కొందరికి దుష్టస్వప్నములు వచ్చును. అవి నిజము కూడ అగును. ఒక రకంగా వారి మేధస్సు సన్నద్ధత దుష్ట, శాపిత స్వప్నముల కొరకే పుట్టించబడును. తమ ప్రాపంచికము మెరుగు పడుటకు, తమ కోరికలు పూర్తి అగుటకు తమ కొరకు మంచి స్వప్నము చూడలేరు. ఇతరుల పట్ల శుభావార్త అగు స్వప్నములు చూడలేరు. వీటి స్వప్నముల పరిస్థితి మూడు రకాలలో ఒక శారీరక ఉదాహరణను పోలియుండును. అనగా ఒక వ్యక్తి దూరము నుండి అగ్ని పొగను చూడును. కాని అగ్ని కాంతిని చూడడు. అగ్ని వేడిని కూడ గుర్తించడు. ఎందుకనగా వీరు దేవునితో పూర్తిగా దూరముందురు. అధ్యాత్మిక విషయములలో ఒక పొగ మాత్రమే వారి అదృష్టములో యుండును. దానితో ఎలాంటి కాంతి లభించదు.

సువార్త వాణి పొందు రెండవ రకం వారు దేవునితో కొంత సంబంధము కలిగియుందురు. కాని సంపూర్ణ సంబంధముండదు. వీరి స్వప్నములు, సువార్తవాణీల స్థితి శారీరక దృశ్యమును తలపించును. ఒక వ్యక్తి చీకటి రాత్రి, తీవ్ర చలి రాత్రిలో దూరము నుండి ఒక అగ్ని జ్యోతిని చూడును. ఈ చూడడంతో అతనికి ఏ మేరకు లబ్ది కలుగుననగా బొందలు, ముల్లులు, రాళ్ళ, సర్పములు, మృగాలు యున్న దారి నుండి వారు దూరముందురు. కాని ఈ జ్యోతి అతన్ని చలి, వినాశనము నుండి రక్షించలేదు. అతడు అగ్ని వేడి గుండము వరకు చేరనిచో చీకటిలో నాశనమగు వాని వలె నాశనమగును.

సువార్తవాణి, స్వప్నములు పొందు మూడవ రకం వారి స్వప్నములు, సువార్తవాణీల ఒక శారీరక దృశ్యమును పోలియుందురు. ఒక వ్యక్తి చీకటి, తీవ్ర చలి గల రాత్రిలో అగ్ని సంపూర్ణ జ్యోతిని చూడడమే కాక అందులో నడుచును, దాని వేడి గుండములో ప్రవేశించి చలి నష్టము నుండి రక్షింపబడును. మానసిక కోరికల చొక్కాను దైవ ప్రేమలో దహనం చేసినవారు, అల్లాహ్ తాలా కొరకు కఠిన జీవితమును ఎన్నుకొనిన వారు ఈ స్థాయికి చేరుకొందురు. వచ్చే మరణమును ముందే చూచెదరు. పరుగెత్తి ఆ మరణమును స్వీకరింతురు. దైవమార్గములో ప్రతి బాధను స్వీకరింతురు. దేవుని కొరకు తమ మనసు శత్రువులై దానికి విరుద్ధముగా ప్రయత్నించి దైవదూతలు కూడ వీరి ఈ విశ్వాసమును చూచి ఆశ్చర్యము, విచిత్రములో పడే విధముగా విశ్వాస శక్తిని చూపుదురు. వారు ఆధ్యాత్మిక వీరులు. షైతాన్ దాడులన్ని వీరి ఆధ్యాత్మిక శక్తికెదుట విఫలమగును. వారు విశ్వసనీయ పురుషులగుదురు. ప్రాపంచిక రుచుల దృశ్యములు వారిని మార్గభ్రష్టులుగా చేయలేవు. సంతానము ప్రేమ, భార్య సంబంధము వారిని నిజమైన ప్రేమికునితో దూరము చేయలేదు. సంక్షిప్తముగా ఏ బాధ వారిని భయపెట్టలేదు, ఏదేని మానసిక కోరిక వారిని దేవునితో విడదీయలేదు, ఏ బంధము అల్లాహ్ తాలాతో గల బంధములో అంతరాయం కలిగించలేదు"

*(హఖీఖతుల్ వహీ రుహాని ఖజాయిన్, సం॥ 22, పు॥ 20-24)*

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## ఖాతమున్నబియ్యీన్ సరియైన భావము

(హజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రవచనములు)

✡ ✡ ✡

"నేను విస్తారముగా ఈ క్రింది విషయములను ముస్లిముల ముందు ఈ దైవ గృహములో స్పష్టముగా తెలుపుచున్నాను. గౌ॥ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం ఖత్మె నబువ్వత్‌ను నేను విశ్వసిస్తాను. ఖత్మె నబువ్వత్‌ను విశ్వసించని వ్యక్తిని అధర్ముడని, ఇస్లాం నుండి బహిష్కృతుడని భావించెదను."

*(తఖ్రీర్ వాజిబుల్ ఈలాన్, తబ్లీఘె రిసాలత్ సంపుటి 2 పుట 44)*

ఖత్మె నబువ్వత్‌ను నమ్మరను ఆరోపణను ఖండించుచు వారిట్లనిరి.

"మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించమని నాపై, నా జమాఅత్‌పై మోపుచున్న ఆరోపణ ఒక పెద్ద నింద. మేము ఎంత శక్తి, నమ్మకము, జ్ఞానము, అనుభవముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్ముతామో, విశ్వసిస్తామో దాని లక్షల వంతు కూడ ఇతరులు నమ్మరు. వారి స్థాయి ఇది కానే కాదు. ఖాతముల్ అన్బియాలో నున్న వాస్తవము, గోప్యతను అర్థము చేసుకొనే చేసుకోరు. వారు తాత ముత్తాతల నుండి కేవలం ఒక పదమును వినియున్నారు. కాని దాని వాస్తవికత వారికి తెలియదు, ఖత్మె నబువ్వత్ ఏమిటో, దానిని విశ్వసించే భావమేమిటో తెలియదు. కాని మేము పూర్తి అనుభవముతో (దానిని అల్లాహ్ తాలా బాగుగా ఎరుగును) ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్ముతాము. అల్లాహ్ తాలా ఖత్మె నబువ్వత్ వాస్తవికతను మాకు ఏ విధముగా తెలిపెననగా మాకు త్రాగించిన విజ్ఞాన పానీయముతో మేమొక ప్రత్యేక ఆనందము పొందుతాము. ఈ చెలిమ నుండి త్రాగిన వారు తప్ప దానిని ఎవరు అంచనా వేయలేరు."

*(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 241, 242)*

ఇంతే కాక వారు ప్రమాణపూర్వకముగా ఈ ప్రకటన చేసిరి.

"నేను అల్లాహ్ గౌరవ, వైభవ సాక్ష్యముగా చెప్పుచున్నాను. నేను విశ్వాసిని, ముస్లిమును. నేను అల్లాహ్ తఆలా, అతని పుస్తకములు, అతని ప్రవక్తలు, అతని దేవదూతలను, మరణము తరువాతి జీవితమును విశ్వసిస్తాను. మన ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం సర్వ ప్రవక్తలలో ఉత్తములు, ఖాతమున్నబియ్యీన్ అని నా విశ్వాసము."

*(అరబ్బీ పంక్తి అనువాదము: హమామతుల్ బుష్రా పుట 8)*

అహ్మదియ్య జమాఅత్ స్థాపకుల పదములలో అహ్మదియ్య జమాఅత్ ప్రతి సభ్యుడు బహిరంగముగా ఇట్లు డప్పు సాటింపు చేయుచున్నాడు, చేయుచు పోవును.

ہم تو رکھتے ہیں مسلمانوں کا دیں    دِل سے ہیں خُدّامِ ختم المرسلیں

మేము ముస్లిముల ధర్మమును పాటిస్తాము. మనస్ఫూర్తిగా మేము ఖత్మల్ ముర్సలీం సేవకులము.

شرک اور بدعت سے ہم بےزار ہیں    خاک راہِ احمد مختارؐ ہیں!

అన్యారాధన, దురాచారమును మేము ద్వేషిస్తాము. మేము సర్వాధికారి అహ్మద్ (సల్లం) మార్గ ధూలిమి.

تم ہمیں دیتے ہو کافر کا خطاب    کیوں نہیں لوگو تمہیں خوفِ عقاب

(ఓ వ్యితిరేకులారా!) మాకు మీరు అవిశ్వాస బిరుదునిస్తారు. మీకు శిక్ష గురించి ఎందుకు భయము లేదు.

"ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపైనే ప్రవక్తృత్వ విశిష్టతలన్ని ముగిసినవని నేను ఎంతో నమ్మకము, దావాతో చెప్పుచున్నాను. వారికి వ్యతిరేకంగా ఒక సంస్థను స్థాపించు వ్యక్తి అసత్యుడు, మోసకారి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మరొకరిని ప్రవక్తగా విశ్వసించుచు వారి ఖత్మె నబువ్వత్‌ను ముక్కలు చేయు వ్యక్తి శాపితుడని నేను స్పష్టముగా తెలుపుచున్నాను. అందుకే అదే ముహమ్మదీయ ప్రవక్తృత్వ ముద్ర లేని వ్యక్తి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రవక్తగా వచ్చే ఆస్కారం లేదు. మా వ్యతిరేక ముస్లిములు పొరపాటు పడి ఖత్మె నబువ్వత్‌ను విడిచి ఇస్రాయీలీ ప్రవక్తను ఆకాశము నుండి దింపుచున్నారు. నేను తెలుపునదేమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి, వారి శాశ్వత ప్రవక్తృత్వ చిన్నపాటి మహిమ ఏమనగా 13 వందల సం॥ల తరువాత కూడ వారి శిక్షణ, బోధనతో మసీహ్ మౌవూద్ వారి సమాజములో అదే ప్రవక్తృత్వ ముద్రను తీసుకొని వచ్చును. ఇది అవిశ్వాసమైనచో నేను ఈ అవిశ్వాసమును ఆశింతును. కాని వీరి తెలివి చీకటి పాలయ్యెను. ప్రవక్తృత్వ కాంతిలోని ఏ భాగము వీరికి లభించలేదు. కనుక దీనిని అర్థము చేసుకోలేరు. దీనిని అవిశ్వాసమని నిర్ణయించుచున్నారు. వాస్తవానికి దీనితో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్టత, వారి జీవిత సాక్ష్యము లభించును."

*(అల్‌హకమ్:10 జూన్ 1905:పుట2)*

"వైభవోపేతుడైన అల్లాహ్ తాలా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమ్ గల వారిగా చేసెను. అనగా విశిష్టతలు ప్రసాదించే ముద్ర అందించెను. ఇది మరో ప్రవక్తకు నొసంగబడలేదు. అందుకే వారి పేరు ఖాతమున్నబియ్యీన్ అయినది. వారి ఆధ్యాత్మిక దృష్టి ప్రవక్తను సిద్ధము చేయును. ఈ పవిత్ర శక్తి మరెవ్వరికి లభించలేదు."

*(హాషియా హఖీఖతుల్ వహీ : పుట 97)*

"ఒక సమాజపు వ్యక్తి కేవలము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణ వలన దైవవాణి, సువార్తవాణి ప్రవక్తృత్వ స్థాయి పొందినచో, సందేశహరుని పేరుతో సత్కరించబడినచో దీని వలన ప్రవక్తృత్వ ముద్ర తొలగిపోదు. ఎందుకనగా అతను సమాజపు వ్యక్తి, అతని స్వంత ఉనికి ఏమియును లేదు. అతని విశిష్టత అతను అనుసరించిన ప్రవక్త విశిష్టత. అతడు ప్రవక్త మాత్రమే అనబడడు, ప్రవక్త, సమాజపు వ్యక్తి అని అనబడును. కాని సమాజపు వ్యక్తి కాని ప్రవక్త వచ్చినచో ఖత్మె నబువ్వత్‌నకు విరుద్ధము ఏనిర్పడును."

*(చశ్మ మసీహీ: 69 హాషియా)*

"నూతన శాసన ఆదేశములతో కూడిన ప్రవక్తృత్వము మాత్రమే అంతమైనది లేదా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణను వీడి ప్రకటించబడని దావా. కాని ఒక వ్యక్తిని దైవవాణిలో అల్లాహ్ తఆలా సమాజపు వ్యక్తిగా అభివర్ణించగా రెండవ వైపు అతని పేరు సందేశహరుడని నిర్ణయించినచో ఈ దావా పవిత్ర ఖుర్‌ఆన్‌నకు విరుద్ధము కాదు. ఎందుకనగా ఈ ప్రవక్తృత్వము సమాజపు వ్యక్తి అయినందున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వమునకు ఛాయగా యుండును. పూర్తి స్థాయి స్వతంత్ర ప్రవక్తృత్వము కాదు."

*(జమీమ మరాహీనె అహ్మదియ్య 5వ భాగము పుట 177-178)*

తమ ప్రవక్తృత్వ బిరుదు గురించి వారిట్లనిరి.

"ఈ సత్కారము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణతో నాకు లభించినది. నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజ వ్యక్తిని కానిచో, వారిని అనుకరించనిచో ప్రపంచములోని పర్వతములకు సమానంగా నా కర్మలు యుండినను ఈ దైవవాణి సత్కారము పొందేవాడిని కాదు. ఎందుకనగా ఇప్పుడు ముహమ్మదీయ ప్రవక్తృత్వము తప్ప మిగతా ప్రవక్తృత్వములన్నియు అంతమైనవి. శాసనముతో కూడిన ఏ సందేశహరుడు రాలేడు. కాని ముందుగానే సమాజపు వ్యక్తి అయిన శాసనరహిత సందేశహరుడు రావచ్చును. ఇదే తరహాలో నేను సమాజపు వ్యక్తిని, ప్రవక్తను కూడ."

*( తజల్లియాతె ఇలాహియ్య : పుట 24)*

"అల్లాహ్ తాలా పదే పదే నాకిట్లు వార్తనందించెను. అతడు నాకు ఎంతో గొప్పతనము ప్రసాదించును, నా ప్రేమను హృదయములలో నాటును, నా సంస్థ ప్రజలు విద్య, విజ్ఞానములో ఎంత నైపుణ్యము చెందుదురనగా తమ సత్య జ్యోతి, తమ నిదర్శనములు, తమ సంకేతములతో అందరిని అసమాధనపరచుదురు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి నీరు త్రాగును. ఈ సంస్థ ఎంతో వేగముగా పెరుగును, వ్యాపించును. తుదకు భూమిని ఆవహించుకొనును. మధ్యలో అనేక ఆటంకములు ఏర్పడును. ఆపదలు వచ్చును. కాని అల్లాహ్ తఆలా అన్నిటిని మధ్యలో నుండి తొలగించును. తన వాగ్దానమును పూర్తి చేయును. అల్లాహ్ తఆలా నన్ను ఉద్దేశించి ఇట్లు తెలిపెను. రాజులు నీ వస్త్రముల నుండి శుభములు పొందు విధముగా నేను నీకు శుభము వెనుక శుభము ప్రసాదింతును.

కనుక ఓ వినువారు వినుము! ఈ విషయములను గుర్తుచుకొనుము! ఈ భవిష్యవాణీలను తమ పెట్టెలలో భద్రపరచుకొనుము! ఇది అల్లాహ్ తఆలా వాఖ్యము. ఒక రోజు పూర్తి అగును."

*(తజల్లియాతె ఇలాహియ్య : పుట 21-23)*

❁❁❁❁❁

# జుమా ప్రసంగము

తమ ప్రవక్తుత్వంను ప్రకటించుకొన్న తరువాత ప్రవక్తలు వ్యతిరేకించబడుటను మనము వారి చరిత్రలో చూస్తూనే ఉన్నాము. జమాఅత్ పెరిగిన కొద్ది వ్యతిరేకత, అసూయ కూడ పెరుగును. పలు రకాల వ్యతిరేక మార్గాలను వ్యతిరేకులు అనుసరించెదరు. కాని ప్రకటన కర్త అల్లాహ్ తాలా నుండి అవతరించ బడినందున, వ్యతిరేకత ఎదురైనను అతడు సాఫల్యమును పొందుననే వాగ్దానములు, శుభవార్తలు అల్లాహ్ తాలా అందించినందున, ఏ వ్యతిరేకత కూడ వారి అభివృద్ధిలో ఆటంకమును కల్గించదు, ఎలాంటి అవరోధములను సృష్టించలేదు.

ప్రాపంచిక అభివృద్ధి వలన ప్రజలు ధర్మము నుండి దూరమవడంను నేడు మనము చూస్తున్నాము. కాని ధర్మము వైపు ఆసక్తి కలిగిన వారు, సన్మార్గ అన్వేషణలో యున్నవారు కూడ అధిక సంఖ్యలోనే ఉన్నారు. అల్లాహ్ తాలా కూడ వారి హృదయములను గుర్తించును. అందుకే వర్తమాన ఇమామ్‌ను స్వీకరించుటకు వారి హృదయాలను తెరుస్తున్నాడు. ప్రపంచము స్వీకరించాలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ తాలా పంపెను. కావున అతని అనుగ్రహముతోనే ప్రజలు వారిని స్వీకరిస్తున్నారు.

ఒకప్పుడు కార్యక్రమమును కొనసాగించుటకు చింతిస్తుంటిమి. కాని నేడు అదే ఖర్చులో అధిక సమయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం, ఇస్లాం నిజమైన సందేశమును అందించుటకు అల్లాహ్ తాలా అవకాశము కల్పించెను. నీకు సహాయ, సహకారములను అందించెదనని అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానాలను ఏ విధముగా పూర్తిచేసిచూపినాడో నేడు అనేకులు ఆ దృశ్యాలను కళ్ళారా చూసారు.

ఒకరు తమ వ్యక్తి గత జీవితంలో ఉదయం నుండి రాత్రి వేళ వరకు ఇంత గొప్ప కార్యములో నిమగ్నమైనప్పుడు, మరల తఫ్సీరే కబీర్ లాంటి విజ్ఞాన, వివేకములతో కూడిన గ్రంథాలను ఎలా వ్రాయగలరని ఆలోచిస్తూనే ఉన్నాను. ఒకవేళ మిర్జా గులాం అహ్మద్ అసత్యవంతుడైనచో తన సంతానంను ఇంతటి కఠోర కార్యమును తలపెట్టమని ఎందుకు ప్రోత్సహించును. ఒకవేళ మిర్జా గులాం అహ్మద్ అసత్యవంతుడైనచో అతని కుమారుడు ఎందుకు ఈ విధముగా తన గురించి గాని, తన ఆరోగ్యమును, తన కుటుంబమును గాని పట్టించుకోకుండా ఎందుకు పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలలో గల అమోఘమైన, అత్యంత అరుదైన విజ్ఞానపు వజ్ర వైఢుర్యాలను వెలికి తీస్తూ ప్రపంచానికి ఇస్లాం ఘనతను చాటిచెప్పుచున్నాడు. నా మదిలో ఈ ఆలోచనలు కదలాడుచుండానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆ భవిశ్యవాణి నాకు గుర్తుకొచ్చినది. ఆ భవిశ్యవాణిలో హుజూర్ (స) ఇలా తెల్పిరి: ఆవిర్భవించవలసిన మసీహ్ ఆవిర్భవించినప్పుడు అతడు వివాహం చేసుకొనును, అతనికి అసాధారణమైన సంతానం కల్గును. నేను ఆ భవిశ్యవాణిని క్షుణ్ణముగా అర్థం చేసుకొనుటకు ప్రయత్నించగా నా హృదయం చిత్ర విచిత్రమైన భావాలతో నిండిపోయినది. ఆ భావాలను వర్ణించుటకు నా వద్ద పదాలు లెకుండెను. అప్పుడు అసత్యాన్ని అంతమొందించి, దైవ గ్రంథ బోధనలను ప్రపంచంలో వ్యాపింపజేయు ఆ అసాధరణమైన శక్తి వీరేనని పటిష్టముగా విశ్వసించాను. వీరి వలనే తఫ్సీరే కబీర్ వంటి వైభవోపేతమైన ఒక అద్భుత విశ్లేషణ ప్రపంచము ముందుకు వచ్చినది.

బైఅత్ చేసినప్పటి నుండి అల్లాహ్ తాలా శుభములు వర్షము వలె వర్షిస్తున్నవి. దైవాది శక్తులు ఎంతటి అద్భుతములను ప్రదర్శిస్తున్నవనగా వాటిని వ్యక్త పర్చుటకు మా వద్ద పదాలు లేవు. నిజముగానే అతడు అద్భుత మహిమగల దేవుడు. దుఆ చేసిన ప్రతిసారి ఆమోద దృశ్యములను చూచితిమి. మా దేవుడు చాలా కరుణామయుడు. ఇంకను వారిట్లు వ్రాసిరి. నా హృదయంలో నా కన్నా, నా కుటుంబము కన్నా నా సంతానము కన్నా ఎక్కువ ప్రేమ మీ పై, సమస్త విశ్వాసులపైనే గలదు, మీరు చల్లటి నీరు కంటే ఎక్కువ సేదతీర్చువారు, ప్రియమైనవారు.

నేను కూడ అతని నుండి అవతరించబడిన వాడను. అనగా అవతారున్ని. కాని ఎలాంటి క్రొత్త శాసనము లేదా క్రొత్త వాగ్దానము, క్రొత్త బిరుదుతో కాక, కేవలం ఆ ఖాతముల్ అన్బియా పేరున, అతనిలోనే లీనమై, అతని రూపమై అల్లాహ్ ప్రవక్తగా, సత్పురుడిగా అవతరించాను. అనాధిగా అనగా ఆదమ్ కాలము నుండి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు సదా ఈ సూక్తి భావము సత్యమైనది. ఇప్పుడు నా గురించి సత్యమే అగును. ఇన్‌షాఅల్లాహ్! "

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్**
**క్రీ.శ. 07 జులై 2017 (07 వఫా 1396 హి.షు) తేదీన బైతుల్ ఫుతుహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

తమ ప్రవక్తుత్వంను ప్రకటించుకొన్న తరువాత ప్రవక్తలు వ్యతిరేకించబడుటను మనము వారి చరిత్రలో చూస్తూనే ఉన్నాము. జమాఅత్ పెరిగిన కొద్ది వ్యతిరేకత, అసూయ కూడ పెరుగును. పలు రకాల వ్యతిరేక మార్గాలను వ్యతిరేకులు అనుసరించెదరు. కాని ప్రకటన కర్త అల్లాహ్ తాలా నుండి అవతరించ బడినందున, వ్యతిరేకత ఎదురైనను అతడు సాఫల్యమును పొందుననే వాగ్దానములు, శుభవార్తలు అల్లాహ్ తాలా అందించినందున, ఏ వ్యతిరేకత కూడ వారి అభివృద్ధిలో ఆటంకమును కల్గించదు, ఎలాంటి అవరోధములను సృష్టించలేదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను అల్లాహ్ తాలా మసీహ్, మహ్దీగా అవతరింప జేసినందున వారితో కూడ పై విధముగానే వ్యవహరించబడును. మరొక వైపు అల్లాహ్ తాలా సహాయ సహకారములు కూడ గత సాంప్రదాయము ప్రకారమే వీరి పక్షాన కూడ పూర్తి కావలసియుండెను. అల్లాహ్ తాలా వారితో మరియు వారు స్థాపించినటు వంటి జమాఅత్ పట్ల కూడ గత సాంప్రధాయము ప్రకారమే వ్యవహరించెను. ఒకవైపు వ్యతిరేకతలను గురించి, వ్యతిరేకుల దుష్ఫలితములను గూర్చి అల్లాహ్ తాలా వారికి వార్తనందిస్తూనే, మరొక వైపు వ్యతిరేకత ఎదురైనను వారి సంస్థ పెరుగును, వారికి సహకారములు లభించుననే శుభవార్తలను కూడ అందించెను. ఈ విషయములను స్పష్టం చేయు ఎన్నో భవిష్యవాణులు గలవు. అందులో నుండి కొన్నింటిని మీ ముందు ప్రస్తావించెదను. అల్లాహ్ తాలా వారితో ఇట్లనెను. "**నీ స్వచ్ఛమైన, హృదయపూర్వక అభిమాన వర్గమును పెంచుదును.**" (ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 648) మరో దైవవాణిలో ఇట్లు గలదు. "**నేను నీతో, నీ అభిమానుల వెంట యున్నాను.**" ( బదర్ సంపుటి 6, సంచిక 51, దివి: డిసెంబర్ 19, 1907, పుట 4) మరల అల్లాహ్ తాలా ఇట్లనెను. " يَنْصُرُكَ رِجَالٌ نُّوْحِيْٓ إِلَيْهِمْ مِّنَ السَّمَآءِ **మేము ఎవరి హృదయములను ప్రోత్సహించెదమో వారే నీకు సహకరించెదరు.**" (హఖీఖతుల్ వహీ రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 77) మరల ఇట్లనెను. "**నేను నీకు గౌరవమును కల్పించెదను, నీ గౌరవమును పెంచెదను.**" (ఆస్మాని ఫైసలా, రూహాని ఖజాయిన్ సంపుటి 4, పుట 342) మరొక దైవవాణిలో ఇట్లు గలదు. " يَنْصُرُكَ اللّٰهُ مِنْ عِنْدِهٖ అల్లాహ్ తాలా స్వయముగా నీకు సహకరించును." ( హఖీఖతుల్ వహ్యి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 77) ఇవియే గాకుండా ప్రచారమును గురించి, ప్రచార సందేశం ఇతరుల వరకు చేర్చు విషయంను గూర్చి మరల అల్లాహ్ తాలా ఈ విధముగా వాగ్దానము చేసెను. " **నేను నీ ప్రచారమును భూ అంచుల వరకు చేర్చెదను.**" (అల్ హఖం, సంపుటి 2, సంచిక 5,6, దివి: మార్చి 27, ఏప్రిల్ 2, 1898, పుట 13) మరల ఇలా కూడ అనెను. "**అనగా నేను నా ప్రవక్తయే విజయులగుదుమని అల్లాహ్ తాలా నిర్ణయించియున్నాడు.**" (అర్బయీన్ భాగం 2, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 355). ఈ విధముగా వారికి సహాయ, సహకారములను అందించెదనని తెల్పే దైవ వాణులు అనేకముగా గలవు.

నవూజుబిల్లాహ్! ఇవి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా పేరుతో ప్రకటించిన అసత్యకథనాలు కావు. అల్లాహ్ తాలా అన్ని కాలాలలో

తన ఆచరణాత్మక చర్యలను కూడ ప్రదర్శించి, వారి సత్యానికి నిదర్శనముగా నిలిచినాడు. కొన్ని చోట్ల వ్యతిరేకుల కుట్రలను వారిపైనే తిప్పికొట్టి తన సహకార దృశ్యములను ఆచరణాత్మకముగా ప్రదర్శిస్తూ, మరికొన్ని చోట్ల ప్రజలకు స్వయముగా మార్గదర్శనము చేసి వారికి అహ్మదియ్యత్ సత్యమును చూపును. ఇంకో చోట వ్యతిరేకుల దాడులకు విరుద్ధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించినవారికి సహకరించవలెనని ఇతరుల హృదయములలో ఆలోచన కలిగించును. నేను ముందుగా తెల్పినట్లు ఈ విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తాలా చేసిన సహాయ, సహకారముల వాగ్ధానములను సమయాను కూలముగా పూర్తి చేసి చూసెను.

వ్యతిరేకుల దుష్ఫలితములను గురించి తెల్పునట్టి రెండు సంఘటనలను నేను మీ ముందు ప్రస్తావించుటకు ఎంచుకున్నాను. వీటి ద్వారా అహ్మదీయుల విశ్వాసం పటిష్టము కావడమే గాకా, అహ్మదియేతరులకు కూడ అహ్మదియ్యత్ యొక్క వాస్తవికత, సత్యము బహిర్గతమవుతుంది.

నాజిర్ దావతె ఇలల్లాహ్ ఖాదియాన్ ఇట్లు వ్రాసిరి. ఇస్హాఖ్ నామము గల ఒక ముఅల్లిమ్ గారు రమజాన్ మాసం సమీపిస్తుండగా, రమజాన్ సమయ పట్టికను ఇచ్చుటకు తమ బంధువు ఇంటికి వెళ్లిరి. సమయ పట్టిక ఇచ్చి రమజాన్ వైభవము, శుభముల గురించి తెలుపుచుండగా మధ్యలోనే అహ్మదియేతరుడైన ఇక్బాల్ నామము గల ఒక నవ యువకుడు వచ్చి కూర్చొనెను. కొంత సమయము వరకు అతడు మన ముఅల్లిమ్ గారి మాటలను విని, అనంతరం వీరెవరని ఇంటివారిని ప్రశ్నించెను. అందుకు వారి బంధువులు ముఅల్లిమ్ గారిని గూర్చి స్పష్టముగా చెప్పుటను సముచితంగా భావించక వీరు ఫలానా గ్రామము నుండి వచ్చినారని మాత్రమే సమాధానమిచ్చిరి. కాని ముఅల్లిమ్ గారు నేను అహ్మదీయ్య జమాఅత్ ముఅల్లిమ్‌నని స్పష్టముగా తమను తాము పరిచయం చేసుకొనిరి. దానితో ఆ వ్యక్తి తీవ్ర ఆగ్రహానికి గురికాగా, అతని అపోహలను తొలగించుటకు మన ముఅల్లిమ్ గారు తమ వంతుగా పూర్తి ప్రయత్నం చేసిరి. కాని వినుటకు ఆ వ్యక్తి నిరాకరించెను. మాటల మధ్యలో పవిత్ర ఖుర్అన్, ఇస్లాం, హుజూర్ పాక్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు వచ్చినప్పుడు ఇస్లామీయ ప్రత్యేక నామములను వినియోగించే అర్హత మీకు లేదని అతడు అడ్డుకునేది. (పాకిస్తానీ మౌల్వీల ప్రభావమే యున్నట్లున్నది). అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నామము వచ్చినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను మరియు వారి జమాఅత్‌ను తీవ్రంగా దూషించేవాడు. పైగా నేను సౌది అరబ్, బహ్రైన్, ఖతార్ మొ॥ దేశములలో పర్యటించి వచ్చాను. కావున మీ గురించి నాకు అన్ని తెలుసు, సమస్త ఇస్లామీయ దేశములు మీకు వ్యతిరేకముగా తీర్పు నిచ్చాయి. అంతేకాదు ఒకవేళ దారిలో సర్పము, ఖాదియానీ ఎదురైనచో సర్పమును వీడి ఖాదియానీని హతమార్చాలని చెప్పినట్లు కూడ అతడు ప్రగ్భాలు పలుకసాగెను. ఖాదియానీని హతమార్చి, పుణ్యము కూడగట్టుకొను అవకాశము నేడు లభించినదని అతడు నన్ను కొట్టుటకు పదే పదే లేచి ప్రయత్నించినను అతడు అతని ప్రయత్నంలో సఫలము కాలేకపోయెను. మరల మన ముఅల్లిమ్ గారిట్లు తెల్పిరి: నేను ఎంతో ఓర్పు, సహనముతో అతని మాటలను విన్నాను. దూషణలలో, తిట్లలో అతడు హద్దులు దాటినప్పుడు నేను అహ్మదీయ్యా జమాఅత్ ముఅల్లిమ్ కానిచో చంపాలనే లేదా చనిపోవాలనే నీ కోరికను తీర్చేవాడిని, కాని దూషణలకు బదులు దుఆలు చేయాలని మాకు బోధించబడెను, అందుకే నేను సహనము పాటించుచున్నానని చెప్పితిని. అనంతరం అతడు మౌనము పాటించి, నేటి తరువాత మీరు ఈ గ్రామములో కనిపించినచో అంతు చూస్తానని హెచ్చరించెను. ఎవరు దూష్ఫలితానికి గురవుతారో సమయమే చెప్పునని నేను సమాధానమిచ్చి నేను మౌనముగా అక్కడి నుండి వెళ్లిపోతిని. ఖాదియానీయ్యత్‌ను వీడమని చుట్టు ప్రక్కల గ్రామస్థులను ఈ వ్యక్తి ప్రచారము చేయుచుండెను. కాని ప్రజలు ఇతని మాటలను పట్టించుకునే వారు కాదు. మొత్తానికి నేను రమజాన్ తరువాత పదిహేను రోజులు సెలవు తీసుకొని స్వగ్రామమునకు వెళ్ళితిని. తిరిగి వచ్చిన తరువాత జమాఅత్‌ను దూషించిన ఇఖ్మాల్ అనే వ్యక్తి అకస్మాతుగా గుండె పోటుకు గురై చనిపోయాడని ఒక వృద్దురాలు నాకు తెలిపెను. ఈ సంఘటనతో జమాఅత్ సభ్యుల విశ్వాసము పెరగడంతో పాటు ఆ చిన్న గ్రామస్తులు కూడ మేము మా కన్నులతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు అల్లాహ్ తాలా అందించిన సహాయ, సహకారములను చూచినామని సాక్ష్యమిచ్చిరి. పైగా అవమానించేవారే అవమానంతో అంతమైన దృశ్యమును చూచినామని అహ్మదియేతరులు కూడ చాలా ప్రభావితులైరి.

అదే విధముగా యమన్ దేశానికి చెందిన ఘానిం గారు వ్యతిరేకుల దుష్పరిణామములను గూర్చి ఈ విధముగా తెల్పిరి: నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించిన క్షణం నుండి నేను జమాఅత్ సందేశమును వ్యాపింపజేయుటకు ప్రయత్నిస్తూనే ఉన్నాను. కాని నవ యువకులతో కూడిన ఒక అల్లరి మూక నుండి నాకు హేచ్చరికలు రావడం కూడ ప్రారంభించాయి. 2010వ సంవత్సరములో వచ్చిన రమజాన్ మాసంలో " జామిఅ తుల్ ఈ మాన్" నిర్వాహకునితో సంభాషించుమని మా పొరుగు వారు కొందరు నన్ను బలవంతముగా వారి వద్దకు తీసుక వెళ్ళిరి. అక్కడికి ఒక మౌల్వీ కూడ వచ్చెను. నేను ముందుగా వారి ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిదర్శనములను గూర్చిన ఆధారములను వారికి చూపించితిని, ఆ తరువాత ధర్మ భ్రష్టులను హతమార్చు అంశం, జిహాద్, మసీహ్ మరణం వంటి ఆంశాలపై చర్చింతిని. వారు ఎలాంటి ఆధారములు చూపకుండానే అవి వారి ధార్మిక సిద్ధాంతాలని తెల్పుచుండిరి. కాని నేను చర్చించు ప్రతి అంశంను పవిత్ర ఖుర్ఆన్ మరియు హదీసుల ద్వారా నిరూపించితిని. మొత్తానికి జామిఅ నిర్వాహకుడు కొంత వరకు సంస్కారముతోనే సంభాషించినను, ఇతరులు మాత్రం దూషితమైన పదజాలమును ఉపయోగించిరి. పైగా వారు ముబాహిలా కోసం ఆహ్వానించిరి. అందుకు నేను ముబాహిలా కేవలం సమయపు ఇమాం మాత్రమే చేయునని సమాధానం ఇచ్చితిని. కాని వారు పదే పదే వెంటబడడం వలన ఒకవేళ స్వీకరించనిచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వచ్ఛతపై నాకే పటిష్టమైన విశ్వాసం లేదని భావించెదరనే ఆలోచనతో నేను వారి ముబాహిలను స్వీకరించితిని. ఈ విధముగా ఆ అంశం అంతటితో ముగిసింది. ఆ తరువాత కూడ ఆ యువకుల మూక నన్ను దూషిస్తూనే ఉండేది. ప్రచారాన్ని అడ్డుకునేది. రమజాన్ మాసపు చివరి రోజులలో నేను ఇంటి నుండి బయటకు వెళ్ళుచుండగా ఒక బాలుడు వచ్చి బాబాయి మీ గురించి ఆ అల్లరి మూక ఒక పథకం రచిస్తుంది. కావున నీవు జాగ్రతగా ఉండమని నాకు తెలుపెను. ఇంతలోనే ఆ మూకాకు చెందిన కొందరు వ్యక్తులు వచ్చి నన్ను కొట్టుచూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను దూషించడం ప్రారంభించిరి. ఆ గాయాలతో నేను ఇంటికి చేరుకొని రెండు రకాతుల నఫిల్ నమాజ్‌ను సల్పితిని. నమాజ్‌లో ఓ అల్లాహ్ ! వారి పట్ల నీ శక్తిని ప్రదర్శించుమని దుఆ చేసితిని. దుఆ చేసిన రెండు మూడు రోజులలోనే ఆ మూక సభ్యులు పరస్పరం సంఘర్షించుకొనిరి. పరస్పరం కత్తులతో పోరాడుకొనిరి. వారిలో ఒకరి ముఖము కత్తిపోట్లకు గురి కాగా , ఆ సంఘటణ తరువాత వారందరు ఎవరి కంటికి చిక్కకుండా ఎక్కడికో పారిపోయిరి. నేటి కూడ వారి ఆచూకి ఎవరికి తెలియని పరిస్థితి. నా పొరుగు వారు కూడ తమ గృహమును అమ్ముకొని మరొక చోటుకు వెళ్ళిరి. జామిఅ నిర్వాహకుని నుండి జామిఅను దేశ ద్రోహులైన అడవి తెగలవారు ఆక్రమించుకొనిరి. కొన్ని రోజులకే ఆ దేశ ద్రోహులపై ప్రభుత్వం బాంబుల వర్షం కురిపించడంతో ఆ జామిఅ ఖంధరముగా మిగిలిపోయెను. ద్రోహులు భయముతో సౌది అరబ్‌కు పారిపోయిరి.

ప్రాపంచిక అభివృద్ధి వలన ప్రజలు ధర్మము నుండి దూరమవడంను నేడు మనము చూస్తున్నాము. కాని ధర్మము వైపు ఆసక్తి కలిగిన వారు, సన్మార్గ అన్వేషణలో యున్నవారు కూడ అధిక సంఖ్యలోనే ఉన్నారు. అల్లాహ్ తాలా కూడ వారి హృదయములను గుర్తించును. అందుకే వర్తమాన ఇమామ్‌ను స్వీకరించుటకు వారి హృదయాలను తెరుస్తున్నాడు. ప్రపంచము స్వీకరించాలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ తాలా పంపెను. కావున అతని అనుగ్రహముతోనే ప్రజలు వారిని స్వీకరిస్తున్నారు.

ఆయూరికోస్ట్ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. స్థానిక ముబల్లిఘ్‌తో కలిసి ఒక గ్రామమునకు ప్రచార నిమిత్తం వెళ్లి, మసీహ్ మౌవూద్, ఇమామ్ మహ్దీ ఆగమనము గురించి ప్రజలకు తెల్పినాము. కొంత కాలము తరువాత రెండవ సారి అక్కడికి వెళ్లి ప్రయత్నించగా ఆ గ్రామ ఇమామ్‌తో పాటు 15 మంది అహ్మదియ్యత్ స్వీకరించారు.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ఫలితముగా ఈ నెలలో ఖుద్దాముల్ అహ్మదియ్య జాతీయ ఇజ్తిమా ఆబిజాన్‌లో జరుగుచున్నదని వారికి తెల్పినాము. జమాఅత్‌ను, జమాఅత్ సభ్యులను నిశితంగా పరిశీలించుటకు ఒక వ్యక్తిని ఆబిజాన్‌కు పంపాలని గ్రామస్తులు నిర్ణయించుకొనిరి. ఆ గ్రామములోని ఒక వ్యక్తి ఇజ్తిమాలో పాల్గొని తిరిగి వచ్చిన తరువాత జమాఅత్ సభ్యులను గూర్చి, వారి మధ్య గల సోదరభావ వాతవరణమును గూర్చి, వారి పట్ల మంచి ప్రభావము ఏర్పడినదని తెలిపెను. కొంత కాలము తరువాత మరల వారు ప్రచారము కొరకు వెళ్లగా, అక్కడ రాత్రి ఇషా నమాజ్, ఫజర్ నమాజ్ తరువాత మసీహ్ మౌవూద్ గురించి ప్రశ్నోత్తరాలు జరిగెను. చాలా సమయము వరకు ఈ ప్రశ్నోత్తరాలు జరిగినవి.తద్వారా మరో 26 మంది అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. ఇలా అక్కడ మొత్తం 41 మందితో జమాఅత్ ఏర్పడినది.

అహ్మదియ్యత్‌ను అంతం చేయాలని ఒక వైపు వ్యతిరేకతిరేకులు ప్రయత్నిస్తున్నారు. కాని మరోవైపు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాముతో అల్లాహ్ తాలా చేసిన సహాయ, సహకారముల వాగ్దనములు ఏ విధముగా పూర్తి గావించబడుచున్నాయో తెల్పు ఒక సంఘటణను గూర్చి మీకు తెలుపెదను.

బేనిన్ ముబల్లిఘ్ అన్సర్ గారిట్లు వ్రాసిరి. 2016వ సంవత్సరములో ఒక గ్రామానికి చెందిన 87 మంది బైఅత్ చేసి జమాఅత్ అహ్మదియ్యను స్వీకరించడం వలన వారి గ్రామములో జమాఅత్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడి గ్రామ ఇమాం గారికి నమాజ్‌లతో పాటు జుమా చదువించుటకు తగిన శిక్షణ కూడ ఇవ్వడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన మౌల్వీలు ఏకమై జమాఅత్‌ను విడిచిపెట్టవలసినదిగా ఆ గ్రామస్థులపై ఒత్తిడి తీసుకరావడం జరిగినది. కాని ఆ గ్రామస్థులు ఇంకా ఎంతో పటిష్టముగా జమాఅత్‌తో అనుబంధమును ఏర్పర్చుకున్నారు. ఇక్కడ అపజయమును చవి చూసిన మౌల్వీలు అక్కడి స్థానిక రాజు వద్దకు వెళ్లి ఆయా గ్రామస్థులను జమాఅత్‌ను వీడేలా చేవలెనని వేడుకొనిరి. ఫలితముగా అక్కడి రాజు గారు మన జమాఅత్ అధ్యక్షుల వారిని పిలిచి ఒకవేళ మీకు కేవలం మస్జిద్‌యే కావలసి యున్నచో మీ గ్రామములో అహ్మదియేతరులైన ఈ మౌల్వీలు మస్జిద్‌ను నిర్మించెదరు, కావున మీరు జమాఅత్‌ను వదిలివేయుమని ఆదేశించిరి. అందుకు అహ్మదియ్యత్‌ను గూర్చి మీకు ఏమి తెలుసును? అని ఆ గ్రామ అధ్యక్షుల వారు ప్రశ్నించగా, నాకు అహ్మదియ్యత్ గూర్చి ఏమియు తెలియదు, కాని ఈ మౌల్వీలందరు అహ్మదీయులు ముస్లింలు కాదని, వీరు భూకోరాం ప్రాంతానికి చెందిన ప్రజలని, వీరు ఉగ్రవాదులని, ఏదో ఒక రోజున మన అందరి ప్రాణాలు తీయుదురని తెల్పినట్లు అక్కడి రాజు గారు సమాధానం ఇచ్చిరి. అందుకు మన అధ్యక్షుల వారు అహ్మదీయులే స్వచ్ఛమైన ముస్లింలు, కాని ఈ మౌల్వీలు మనలను మోసం చేయుచున్నారని రాజు గారికి తెల్పిరి. కాని అక్కడి రాజు గారు అధ్యక్షుల వారి మాటలను నమ్మలేక పోయిరి. అందుకే ఒకవేళ మీరు జమాఅత్‌ను వీడనిచో మిమ్ములను గ్రామము నుండి బహిష్కరించుదనని హెచ్చరించిరి. అందుకు మన అహ్మదీయులు మీరు మమ్ము గ్రామము నుండి బహిష్కరించినను మేము మరొక చోటుకు వెళ్ళదము, కాని అహ్మదియ్యత్‌ను మాత్రం వీడమని స్పష్టముగా తేల్చి చెప్పిరి. ( ఇది ఆ పేద వారి, సుదూర ప్రాంతాలలో నివసించే వారి విశ్వాసం) ఈ సమాధానంతో రాజు గారి మనస్సు మారిపోయినది. ఫలితముగా రాజు గారు మీరు గ్రామమును వీడవలసిన అవసరం లేదు, మీకు ఏది మంచిదని నమ్మకం కుదురునో దానినే అనుసరించుమని సూచించిరి. ఈ విధముగా అల్లాహ్ తాలా వారికి స్థిరత్వమును కల్పించెను. ఈ సంఘటణ ద్వారా కేవలం అహ్మదీయుల విశ్వాసమును పటిష్టము చేయడమే గాకుండా, అహ్మదియేతరుల హృదయాలలో కూడ అహ్మదీయుల పట్ల సున్నితత్వంను సృష్టించి, అక్కడి రాజు గారి మనస్సును మార్చి వేసి అల్లాహ్ తాలా తన సహాయ, సహకారముల నిదర్శనమును చూపించెను.

వ్యతిరేకుల దుష్పరిమాణాలను, అల్లాహ్ తాలా సహాయ, సహకారములను గూర్చిన మరొక సంఘటణను గూర్చి తెల్పుచూ బెనిన్‌కు చేందిన ముబల్లిఘ్ గారు ఇట్లు వ్రాసిరి: మా ప్రాంతములో గల రెండు పెద్ద రేడియో స్టేషన్ల ద్వారా ప్రతి వారము జమాఅత్ ప్రచారము కొనసాగుచున్నది. ఈ విధముగా ఈ ప్రాంతములో గల అనేకుల వరకు జమాఅత్ సందేశము చేరవేస్తున్నాము. ఒక రేడియో స్టేషన్ నుండి ప్రతి బుధవారము 30 నిమిషముల కార్యక్రమము ప్రసారమగుచుండేది. కాని ఈ రేడియో చానల్ వైస్ డైరెక్టర్ మమ్ములను వ్యతిరేకించేవాడు. మా కార్యక్రమాలలో ఆంటకము కల్గించుటకు ప్రయత్నించేవాడు. కాని దైవికముగా ఇదే రేడియో స్టేషన్‌లో అవినీతి ఆరోపణల క్రింద న్యాయస్థానము అతనికి కారాగార శిక్ష విధించినది. క్రొతగా వచ్చిన వైస్ డైరెక్టర్ గారిని మిషన్ హౌజ్‌కు సాధరముగా ఆహ్వానించి, వారికి జమాఅత్ మరియు ఇస్లాం విశ్వాసముల గురించి తెలియపర్చితిమి. అంతేగాకా వారికి కొన్ని లిట్రేచర్ అందించి మా ప్రచార ఉద్ధేశం తెలిపితిమి. కొంత కాలము వారకు వారు మా ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షించసాగిరి. ఆ తరువాత కాలములో వారితో రెండవ సారి సమావేశమైపప్పుడు క్రొత్త డైరెక్టర్ గారిట్లనిరి. నేను మీ ప్రచారముతో చాలా ప్రభావితమైనాను. మీ ప్రచార పద్ధతి చాలా ఆసక్తికరంగా యున్నది. ఒక కార్యక్రమము కొరకు మీరు చెల్లిస్తున్న ఈ నగదులోనే ప్రతి వారము నిజమైన ఇస్లాం ధార్మిక బోధనలు ప్రజలకు తెలియజేస్తూ, వారిలో నెలకొన్న అభద్రత భావాలను, తప్పుడు విశ్వాసములను దూరము చేయుటకు మరొక కార్యక్రమము క్రమం తప్పకుండా చేసుకొనుటకు నేను మీకు అవకాశమును కల్పిస్తున్నానని తెల్పిరి.

ఒకప్పుడు కార్యక్రమమును కొనసాగించుటకు చింతిస్తుంటిమి. కాని నేడు అదే ఖర్చులో అధిక సమయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం, ఇస్లాం నిజమైన సందేశమును అందించుటకు అల్లాహ్ తాలా అవకాశము కల్పించెను. నీకు సహాయ, సహకారములను అందించెదనని అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్ధానాలను ఏ విధముగా పూర్తిచేసిచూపినాడో నేడు అనేకులు ఆ దృశ్యాలను కళ్ళారా చూసారు.

స్వయముగా అల్లాహ్ తాలా హృదయములను తెరుచు మరో సంఘటన ఇట్లు గలదు. ఈజీప్టు దేశ మిత్రులైన అహ్మద్ గారు, ఇస్లాం నిజమైన, స్పష్టమైన వివరణ ద్వారా బోధనలను తెలియ జేస్తున్నందుకు మీమ్ములను అభినందిస్తున్నాను. మీరు బోధించునదే దయాసాగరులైన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి నిజమైన ఇస్లాం. మేము దాయిష్ వారి చర్యలతో విసిగిపోయాము. మా ఆలోచనలన్ని మీ లా మారినచో ఎంత బాగుండును. ఒక కార్యక్రమములో నేను చెప్పిన విధముగా వారు రెండు రకాతులు ఇస్తిఖార నమాజ్ సల్పిరి. మరల వారిట్లు తెల్పిరి: అదే రాత్రి స్వప్నములో నా గృహము ముందున్న గృహములన్ని తొలగిపోవుచున్నవి. తుదకు నా గృహము ముందు ఖాళీ స్థలము ఏర్పడినది. తరువాత నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గృహమును చూచినాను. మీరు తరచు కార్యక్రమాలలో బ్యాక్ స్క్రీన్‌లో చూపే ఖాదియాన్‌లో గల దారుల్ మసీహ్ ప్రాంతమును నేను స్వప్నములో చూచితిని. మరల వారిట్లు తెల్పిరి: నేను దారుల్ మసీహ్ ఒక విత్తనం వలే మొలకెత్తుచున్నట్లు భూమిలో

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوۡ تَقَوَّلَ عَلَيۡنَا بَعۡضَ الۡاَقَاوِيۡلِ ۔ لَاَخَذۡنَا مِنۡهُ بِالۡيَمِيۡنِ ۔ ثُمَّ لَقَطَعۡنَا مِنۡهُ الۡوَتِيۡنَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

**Fazal Homeo Clinic**
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

నుండి భయటకు రావడంను స్వప్నములో చూశాను. ఇదెలా బయటికి వస్తున్నదని నేను ఆచర్యపోయాను. అందులోని కాంతి వెలువడుచుండగా నేను చూచితిని. చంద్రుడు పగలు ఉదయించినాడని ప్రజలు మాట్లాడుకోవడాన్ని నేను విన్నాను. వెనుకకు తిరిగి చూడగా సూర్యుడు కూడ ఉదయించడంను నేను చూశాను. సూర్యుడు, చంద్రుడు రెండు పగలే ప్రత్యేక్షమైనవని నేను వారితో అన్నాను. నేను చాలా సంతోషించాను. ఎందుకనగా నేను మొదటి సారి ఇస్తిఖార చేసి అల్లాహ్ తాలాతో సమాధానము పొందాను. నేను గతములో ముస్లింగానే యున్నను మొదటి సారి అల్లాహ్ తాలా సామీప్యమును పొందుచున్నాను. అహ్మదీయ్య జమాఅత్ వల్లనే ఇది సాధ్యమైనది. నేను మీ అందరికి కృతజ్ఞునిగా యుందును.

అహ్మదియ్యత్‌ను స్వీకరించడం కోసం అల్లాహ్ తాలా ప్రజల హృదయాలను తేరుచు సంఘటణలను గూర్చి నేను మీ ముందు ప్రస్తావించెదను: ఈ సంఘటణ సిరియా దేశమునకు చెందిన అహ్మద్ దర్వేష్ అనే ఒక మిత్రునికి చెందిన సంఘటణ. వారిట్లు తమను గూర్చి పరిచయం చేసుకొనిరి. నేను ఒక ముసల్మానుడనే అయినప్పటికి, ఇస్లాం ధర్మము నుండి చాలా దూరముగా యుండేవాడిని. 2008లో నా సోదరుడు అహ్మదియ్యత్‌ను స్వీకరించెను. ధర్మము నుండి దూరమున్నప్పటికి కూడ నా సోదరుని ఈ చర్య వలన నాకు చాలా కోపం వచ్చినది. అందుకే నేను నా సోదరునితో వాగ్వివాధము చేసేవాడిని, ఏదో ఒక సమస్యలో చిక్కుకునేవాడిని. చివరికి నా సోదరుడు నా నుండి దూరమయ్యెను. నా నుండి తనను తాను కాపాడుకొనుటకు ప్రయత్నించుకోసాగెను. 2011లో సిరియా దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొను చుండగా, నేను సిరియా దేశ ప్రతిపక్ష వర్గంలో చేరితిని. ఆ కాలంలో సిరియాలో గల అన్ని ఇస్లామీయ వర్గాలను చాలా దగ్గర నుండి అధ్యాయనం చేయు అవకాశం నాకు లభించినది. ఒక వర్గం మరో వర్గంను నిందించుటను నేను గ్రహించాను. ప్రతి వర్గం తల తోక లేని సిద్ధాంతలతో తమకంటూ ఒక అభిమతంను ఏర్పచుకున్నాయి. దేశంలో నెలకొన్న దుర్భర పరిస్థితుల కారణముగా మేము పట్టణాలకు దూరముగా ఉండే గ్రామాలకు కుటుంబ సమేతముగా మకాం మార్చితిమి. ఆ సమయంలో మరల నా సోదరునితో ధార్మిక విషయాలను చర్చించు అవకాశం నాకు లభించినది. కాని నేను నా సోదరున్ని ఏ విషయములో ప్రశ్నించినా కూడ వారిచ్చే సమాధనం నన్ను ఆశ్చర్యమునకు గురి చేసేది. అందువలన మనస్సులోనే ఈ ప్రశ్నకు నా అహ్మదియ్య సోదరుడు ఇచ్చే ఈ సమాధానమే సరైనదని భావించేవాన్ని. కాని అతని పట్ల ఉన్న వ్యతిరేకత వలన నేను సత్యమును అంగీకరించ లేకపోవుచుంటిని. వారు మరల ఇట్లు తెల్పిరి: ఈ విధముగా మేము ఒక్కొక్క అంశంపై చర్చిస్తూ చివరికి మసీహ్ మరణ విషయం వరకు చేరుకుంటిమి. ఈ అంశంపై చర్చించిన తరువాత నేను మొదటిసారిగా జమాఅత్ పుస్తకములను కొన్నింటిని సమకూర్చమని నా అహ్మది సోదరున్ని కోరితిని. అందుకు నా అహ్మది సోదరుడు మనము యుద్ధము వలన కురుస్తున్న బాంబుల వర్షపు భయంతో వదిలి వేసిన గృహములోనే ఈ అంశంకు సంబంధించిన పుస్తకములన్నియు గలవని సమాధానమిచ్చెను. మరల వారిట్లు తెల్పిరి: సరే మంచిది, ఒకవేళ పుస్తకములన్ని ఆ గృహములో ఉన్నచో పరిస్థితులకు భయపడకుండా నేను ఆ పుస్తకాలను తీసుకవచ్చెదనని నా అహ్మది సోదరునికి తెల్పుచూ వెంటనే నేను ఆ సమయంలోనే యుద్ధానికి, బాంబులకు, రక్త పాతముకు భయపడకుండా ఆ గృహమునకు చేరుకుంటిని. అక్కడి నుండి ఆ పుస్తకాలన్నింటిని తీసుకవచ్చితిని. తిరిగి వచ్చిన తరువాత నేను ఆ పుస్తకాలను పఠించడం ప్రారంభించాను. ఆ విధముగా నేను మనస్ఫూర్తిగా అహ్మదియ్యత్‌ను స్వీకరించితిని. ఈ విషయాన్ని కూడ నేను నా సోదరునికి తెల్పినాను. కాని అంతర్గత యుద్ధాల వలన నేను బైఅత్ పత్రమును పంపలేకుంటిని. వారు మరల ఇట్లు తెల్పిరి: నేను ముందుగా సిరియా ప్రభుత్వ ప్రతిపక్ష వర్గంలో చేరి ప్రభుత్వంనకు వ్యతిరేకముగా కార్యకలాపాలు చేపట్టేవాడిని, కాని నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత హుజూర్ గారి జుమాఅ ప్రసంగాలను ఆలకించిన తరువాత ప్రభుత్వ వ్యతిరేక కార్యకాలాపాల నుండి దూరముగా ఉండడం ప్రారంభించాను. నా బైఅత్ విషయము తెలుసుకున్న నా తండ్రి నా ఈ చర్య వలన చాలా కోపోద్రికుడై, ఇంట్లో నుండి వెళ్ళిపో, జీవితంలో ఎప్పుడు నీ ముఖం నాకు చూపించకు అని నన్ను వెల్లగొట్టెను. నా విశ్వాసము ముందు నా తండ్రి గారి మాటలు అంత ప్రాముఖ్యత కల్గినవి కావని అర్థం చేసుకున్నాను. దేవుని దయ వలన వారి మనోభావాలకు ప్రభావితుడిని గాకుండా ఉండిపోయాను. చివరికి నేను నా నివాసంను టర్కి దేశమునకు మార్చుకున్నాను. టర్కి చేరుకున్న తరువాత నేను చేసిన మొదటి పని బైఅత్ ఫారం నింపి మీ సన్నిధికి పంపించడమేనని కూడ వారు నాకు తెల్పిరి.

అల్లాహ్ తాలా వ్యతిరేకుల పన్నాగాలను ముక్కలు ముక్కలు చేస్తూ ప్రజల హృదయాలను ఏ విధముగా మార్గదర్శనము వైపు మళ్ళించాడో తెల్పు మరొక సంఘటణను గూర్చి మీకు వివరించెదను. ఈ సంఘటణ మొరాకో దేశ మిత్రునిది. అబ్దుల్ కరీం అనే మిత్రుడు ఒకరు ఈ విధముగా తెల్పుచుండిరి. నేను అన్వేషించిన తరువాత కేవలం అహ్మదియ్య జమాఅత్ ఒక్కటే దైవాదేశం ప్రకారం కొనసాగుచున్నదని అర్థం చేసుకున్నాను. అయినా కూడ నాలో మిగిలిన ఒక ఆరోపణను ఖండించూ సమాధానం కోసం శోధిస్తున్న సమయంలో నాకు అరబి వెబ్‌సైట్‌లో గల మిన్‌హాజ్ తాలిబైన్ అనే పుస్తకము లభించినది. దాని శీర్షికను చూడగానే దానిని చదువాలనే బలమైన కోరిక నాలో కల్గినది. ఆ పుస్తకము పీఠికలోనే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారు వ్యతిరేకుల కొన్ని ఆరోపణలకు సమాధానములు ఇచ్చిరి. ఆ ఆరోపణలలో ఒక ఆరోపణ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారు ఎలాంటి పని లేకుండా కూర్చోని ఉంటారు, కాలక్షేపం చేస్తుంటారు. అందుకు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) సమాధానంగా ఉదయం మెల్కొన్న సమయం నుండి రాత్రి నిద్రకు ఉపక్రమించే వరకు వారు ఆచరించు దినచర్యను అందులో పొందుపర్చిరి. ఆ మొరాకో మిత్రడు మరల ఈ విషయముతో పాటు తన ఆలోచనలను కూడ వ్రాసిరి: ఒకవైపు నేను ఆ పుస్తకమును చదువుచుండగానే మరొవైపు నాకు తఫ్సీరే కభీర్‌ను గూర్చి ఆలోచనలు నా మదిలో కదలాడుచుండెను. ఒకరు తమ వ్యక్తి గత జీవితంలో ఉదయం నుండి రాత్రి వేళ వరకు ఇంత గొప్ప కార్యములో నిమగ్నమైనప్పుడు, మరల తఫ్సీరే కభీర్ లాంటి విజ్ఞాన, వివేకములతో కూడిన గ్రంథాలను ఎలా వ్రాయగలరని ఆలోచిస్తూనే ఉన్నాను. ఒకవేళ మిర్జా గులాం అహ్మద్ అసత్యవంతుడైనచో తన సంతానంను ఇంతటి కఠోర కార్యమును తలపెట్టమని ఎందుకు ప్రోత్సహించును. ఒకవేళ మిర్జా గులాం అహ్మద్ అసత్యవంతుడైనచో అతని కుమారుడు ఎందుకు ఈ విధముగా తన గురించి గాని, తన ఆరోగ్యమును, తన కుటుంబమును గాని పట్టించుకోకుండా ఎందుకు పవిత్ర ఖుర్ఆన్ బోధనలలో గల అమోఘమైన, అత్యంత అరుదైన విజ్ఞానపు వజ్ర వైఢుర్యాలను వెలికి తీస్తూ ప్రపంచానికి ఇస్లాం ఘనతను చాటిచెప్పుచున్నాడు. నా మదిలో ఈ ఆలోచనలు కదలాడుచుండానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆ భవిశ్యవాణి నాకు గుర్తుకొచ్చినది. ఆ భవిశ్యవాణిలో హుజూర్ (స) ఇలా తెల్పిరి: ఆవిర్భవించవలసిన మసీహ్ ఆవిర్భవించినప్పుడు అతడు వివాహం చేసుకొనును, అతనికి అసాధారణమైన సంతానం కల్గును. నేను ఆ భవిశ్యవాణిని క్షుణ్ణముగా అర్థం చేసుకొనుటకు ప్రయత్నించగా నా హృదయం చిత్ర విచిత్రమైన భావాలతో నిండిపోయినది. ఆ భావాలను వర్ణించుటకు నా వద్ద పదాలు లెకుండెను. అప్పుడు అసత్యాన్ని అంతమొందించి, దైవ గ్రంథ బోధనలను ప్రపంచంలో వ్యాపింపజేయు ఆ అసాధరణమైన శక్తి వీరేనని పటిష్టముగా విశ్వసించాను. వీరి వలనే తఫ్సీరే కభీర్ వంటి వైభవోపేతమైన ఒక అద్భుత విశ్లేషణ ప్రపంచము ముందుకు వచ్చినది. ప్రపంచములో ఈ గ్రంథమునకు సాటియే లేదు. మిన్‌హాజ్ తాలిబైన్‌లో గల ఈ అంశంను చదవగానే బైఅత్ చేయుటకు అడ్డుగా ఉన్న ఆటంకములన్నియు తొలిగిపోయాయి. దాని ఫలితముగా నేను మనస్ఫూర్తిగా బైఅత్ చేయుటకు సిద్ధపడినాను. ఈ విధముగా అల్లాహ్ తాలా కూడ ఎంతో చిత్ర విచిత్రమైన మార్గాల ద్వార కూడ సన్మార్గం చూపుతుంటాడు.

దైవస్వప్నము ద్వారా స్వయముగా అల్లాహ్ తాలా ఎలా మార్గదర్శనము





చేయుచున్నాడో దానిని గూర్చి తెల్పుచూ యమన్ మహిళ ఈమాన్ గారిట్లు తెలిపిరి. ఇమామ్ మహ్దీ కాలము వరకు జీవించాలని నాకు బాల్యము నుండే కోరిక యుండేది. ఇందుకై నేను దుఆ చేసే దానిని. ఒక రోజు నేనొక అరబీ చానల్ చూస్తుండగా, అందులో ఒక ధార్మిక కార్యక్రమములో ఒక ప్రఖ్యాత మౌల్వీతో ఎవరో ఒకరు అహ్మదీయ్య జమాఅత్ పేరును ప్రస్తావించకుండానే "ఇమామ్ మహ్దీ అవతరించారు, వారి తరువాత ఖిలాఫత్ ఏర్పడినదని వారు ప్రకటించుకొనుచున్నారు" ఇది ఎంత వరకు నిజమని ప్రశ్నించిరి. అందుకు వీరు అపోహలతో కూడిన విశ్వాసములు కలిగియున్నారు, అబద్ధీకులు. కనుక మీరు వీరి వలలో చిక్కుకునే బదులు తమ రోజువారి జీవితము గడుపుము. ఎందుకనగా ఇమామ్ మహ్దీ వచ్చినప్పుడు అందరికి తెలిసిపోవును. వారిని అన్వేషించవలసిన అవసరం లేదని ఆ మౌల్వీ గారు సమాధానం ఇచ్చిరి. ఈమాన్ గారు మరల ఇట్లు తెల్పిరి: ఈ విషయము నా హృదయంలో, మెదడులో అనుమానంను రేకెత్తించినది. అనంతరం ఒక రోజు 2009లో కొందరు వ్యక్తులు మహ్దీ అవతరించినట్లు ప్రకటిస్తున్న ఒక చానల్‌ను నేను చూశానని నా తమ్ముడు నాతో చెప్పగా, వెంటనే పైన తెలిపిన మౌల్వీతో అడిగిన ప్రశ్న మరియు వారిచ్చిన సమాధానము గుర్తుకొచ్చినవి. ఇమామ్ మహ్దీ అవతరణ గురించి ప్రకటించిన జమాఅత్‌ను గూర్చియే ప్రశ్నించారని నేను అర్థము చేసుకున్నాను. నేను నా సోదరునితో ఈ చానల్ ఫ్రిక్వెన్సీ తీసుకొని చానల్ చూడడం ప్రారంభించాము. అప్పుడు అల్ హవారుల్ ముబాషిర్ కార్యక్రమము ప్రసారమగుచుండెను. ఈ కార్యక్రమములో పాల్గొన్న వారిని ఒక్కొక్కరిగా చాలా క్షుణ్ణంగా పరిశీలించితిని. వారి ముఖములపై విచిత్ర మెరుపు, కాంతి మొ॥ కనువిందు జేసెను. ఇంత మంచివారిని, బుద్ధిమంతులను మార్గభ్రష్టులని పేర్కొనడం వలన వారిపై నాకు దయ కలిగినది. అనంతరం నేనిట్లు భావించితిని. నేడు మనలో ఐక్యత కొరవడినది, మనకు కావలసినది ఐక్యత, కాని వీరి వచ్చి మరో వర్గమును స్థాపించిరి. ఇస్లాంలో ఇంత కంటే ముందు వర్గములు ఏమైనా తక్కువున్నయా అనే భావన నాలో కల్గినను వారి సంభాషణలు నన్ను ఎంతగానో ముగ్ధురాలిని చేసినవి. ఈ కార్యక్రమము ముగిసిన తరువాత ఒక అరబి పద్యము ఆలపించబడెను. ఇది హజ్రత్ ఇమామ్ మహ్దీ రచించారని ఖసీదహ్‌ను గుర్చి వారు వ్రాసిరి. ఈ ఖసీదహ్ వాక్యములు ఎంతో ప్రభావితమై యుండెను. నేను నాభర్తతో కలిసి ఈ చానల్‌ను చూడడం ప్రారంభించితిని. క్రమేణా ఈ చానల్‌తో మా అనుబంధము పెరుగుచూ పోయింది. తుదకు కొద్ది రొజులలోనే ఇతర చానల్లన్ని వదిలిపెట్టి కేవలం ఎమ్.టి.ఏ చానల్ మాత్రమే చూడసాగితిమి. కుటుంబములోని ప్రతి ఒక్కరు ఈ చానల్ ద్వారా ప్రసారమయ్యే కార్యక్రమాలనే ఇష్టపడేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాక్యముల ప్రభావము, చాలా విచిత్రముగా యుండెను. వారి ఖసీదహ్‌ను వినుచుండగా నేను కన్నిరు పెట్టుకుంటిని. ఈ పదములు అల్లాహ్ తాలా వైపు నుండి అవతంరించిన వ్యక్తి ద్వారానే వెలువడవచ్చును. ఇటువంటి అద్భుత ప్రభావము, హృదయమును అత్తుకునే సందేశము ఒక సాధారణ వ్యక్తికి సాధ్యము కాదని భావించాను. అన్ని విషయముల గురించి సంతృప్తి కలిగిన తరువాత జనవరి 2010లో బైఅత్ ఉతరము వ్రాసినాను. ఇంటర్నెట్ దుకాణము నుండి ఉత్తరము పంపుటకు నా భర్త చాలా ప్రయత్నించెను. కాని సఫలము కాలేదు. ఈ సఫలము లభించకపోవడంతో నా బాల్యములో చూచిన ఒక స్వప్నము నాకు గుర్తుకు వచ్చెను. ఒక ఎడారి ప్రాంతములో నాకొక పొడగాటి నీడ కనిపించెను. ఇది ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీడ అని నాకు స్వప్నములో తెలుపబడెను. ఆ నీడ నా వైపు చెయ్యి చాపెను. దానిని పట్టుకొనుటకు నేను పరుగెత్తినాను. ఈ ప్రయత్నములోనే పడుచు లేస్తూ పరుగెత్తడం మొదలు పెట్టాను. ఇంతలోనే నేను మేల్కొంటిని. ఈ స్వప్నములో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీడ అనగా వారి విశిష్టతలకు ఛాయ రూపులు, ఛాయ ప్రవక్త హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అని నేను భావిస్తున్నాను. అల్లాహ్ తాలా కరుణించి ప్రయత్నించిన తరువాత వారి హస్తమును పట్టుకునే అవకాశము నాకు కలిగించెను. అనేక ప్రయత్నములు విఫలమైన తరువాత మార్చి 2010లో బైఅత్ చేయుటలో మేము సఫలమైనాము. బైఅత్ చేసినప్పటి నుండి అల్లాహ్ తాలా శుభములు వర్షము వలె వర్షిస్తున్నవి. దైవాది శక్తులు ఎంతటి అద్భుతములను ప్రదర్శిస్తున్నవనగా వాటిని వ్యక్త పర్చుటకు మా వద్ద పదాలు లేవు. నిజముగానే అతడు అద్భుత మహిమగల దేవుడు. దుఆ చేసిన ప్రతిసారి ఆమోద దృశ్యములను చూచితిమి. మా దేవుడు చాలా కరుణామయుడు. ఇంకను వారిట్లు వ్రాసిరి. నా హృదయంలో నా కన్నా, నా కుటుంబము కన్నా నా సంతానము కన్నా ఎక్కువ ప్రేమ మీ పై, సమస్త విశ్వాసులపైనే గలదు, మీరు చల్లటి నీరు కంటే ఎక్కువ సేదతీర్చువారు, ప్రియమైనవారు.

వ్యతిరేకతలు, షైతాన్ దాడులు ఎదురైనను సత్యస్వభావికులకు అల్లాహ్ తాలా మార్గదర్శనము చూపుతూనే వస్తున్నాడు. వారి అపోహలను దూరము చేసి అహ్మదీయ్యత్‌ను స్వీకరించే అనుగ్రహము కల్పిస్తున్నాడు. అల్లాహ్ తాలా స్వయముగా వారిని పట్టుకుని అహ్మదీయత్‌ను స్వీకరించే అనుగ్రహము కల్పించు అనేక సంఘటనలు మన ముందుకు వచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సహాయ, సహకార దృశ్యములను చూపిస్తున్నాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వస్సలాంతో అల్లాహ్ తాలా ఇట్లనెను." ప్రపంచము ముగియునంత వరకు నీ పేరును గౌరవముగా నిలుపుదును. నీ ప్రచారమును భూ అంచుల వరకు చేరుస్తాను". మరల ఇట్లనెను. "నీ అవమానము గురించి చింతిస్తున్నావారు, నీ నామమును విఫలము చేయుటకు, నిన్ను ఓడించుటకు ఆలోచిస్తున్న వారు స్వయముగా విఫలమగుదురు, అపజయముతో మరణింతురు." అల్లాహ్ తాలా మరల ఇట్లనెను: " నేను స్వచ్ఛమైన, అభిమానులైన నీ జమాఅత్ సభ్యులను క్రమ క్రమముగా పెంచుతూ పోవుదును. వారి సంపద మరియు సంతానమును వృద్ధి చేసెదను. అందులో శుభములను చేకూర్చెదను. వారు ఇతర ముస్లిం వర్గీయులపై ఈర్ష, ద్వేషములు గల వారిపై ప్రళయ కాలం వరకు విజయము సాధిస్తూనే ఉండెదరు. అల్లాహ్ తాలా వారిని ( విశ్వాసులను) ఏనాడు మరచిపోడు, వదిలివేయడు. ఉన్నత స్వభావికులందరు ఉత్తమమైన బహుమతులను పొందెదరు.

( ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 648)

దీని ప్రకారము ప్రతి రోజు వినయము, విశ్వసనీయతతో జమాఅత్‌లో ప్రవేశించుటకు ప్రతి వినయునికి, అహ్మదీకీ అల్లాహ్ తాలా అనుగ్రహమిస్తున్నాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తాలా చేసిన అనేక వాగ్దానములు పూర్తి అవడంను మనం చూస్తూనే ఉన్నాము. అధిక సంఖ్య అను వాగ్దానము కూడ త్వరలోనే పూర్తి అగును. ఇన్‌షాఅల్లాహ్. అసూయ, ఈర్ష గలవారిపై ఆధారాలతో మనము ఎల్లప్పుడు విజయమునే సాధిస్తున్నాము. వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. నేను మీ ముందు ప్రస్తావించిన సంఘటణలలో కూడ అనేకులు మా వద్ద ఎలాంటి ఆధారాలు లేకున్నను కేవలం వ్యతిరేకత వలనే తిరస్కరిస్తున్నామనే విషయమును అంగీకరించారు. ఇక ముందు కూడ ఆధారాల ప్రకారం మనమే విజయమును సాధించెదము. ఇన్షా అల్లాహ్, అల్లాహ్ తాలా శుభములను పొందుటకు మనము తమ విశ్వసనీయతను పెంచుకోవలసిన అవసరం మనకు ఎంతైనా గలదు. తద్వారా అల్లాహ్ తాలా శుభములకు మనము వారసులగుదుము. ఇందుకు అల్లాహ్ తాలా మనందరిని అనుగ్రహించు గాక!

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహివస్సలాం గారి ఒక ఉపదేశమును వినిపించెదను.

"తమ కుట్రలు, తమ నిరాధార అసత్యములు, ఆరోపణలతో, తమ అవహేళనతో అల్లాహ్ తాలా సంకల్పములో ఆటంకము ఏర్పరచుదురని లేదా ప్రపంచామును మోసము చేసి దానిని వాయిదా వేయు వ్యాధికి గురి చేయుదురని వ్యతిరేకులు భావిస్తున్నారా?. సత్యవిరోధకులు గతములో సఫలమైనచో ఇప్పుడు కూడ సఫలమగుదురు. కాని అల్లాహ్ తాలా వ్యతిరేకులు, ఆకాశములో తీసుకోబడిన అతని సంకల్పమునకు గల వ్యతిరేకులు సదా అవమానము, ఓటమికి గురైనచో వీరు కూడ తప్పక ఒక రోజు విఫలమై, అవమానికి గురవుదురు. అల్లాహ్ చెప్పినది ఎన్నడు తప్పు కాలేదు. తప్పు కాదు. كَتَبَ اللّٰهُ لَاَغْلِبَنَّ اَنَا وَرُسُلِي అనగా నేను నా ప్రవక్త విజయము సాధింతుమని అల్లాహ్ తాలా తన సాంప్రదాయకముగా, శాసన పరముగా ఆది నుండి నిర్ణయించియున్నాడు. కావున నేను కూడ అతని నుండి అవతరించబడిన వాడను. అనగా అవతారున్ని. కాని ఎలాంటి క్రొత్త శాసనము లేదా క్రొత్త వాగ్దానము, క్రొత్త బిరుదుతో కాక, కేవలం ఆ ఖాతముల్ అన్బియా పేరున, అతనిలోనే లీనమై, అతని రూపమై అల్లాహ్ ప్రవక్తగా, సత్పురుడిగా అవతరించాను. అనాధిగా అనగా ఆదమ్ కాలము నుండి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు సదా ఈ సూక్తి భావము సత్యమైనది. ఇప్పుడు నా గురించి సత్యమే అగును. ఇన్‌షాఅల్లాహ్! "

( నుజూలే మసీహ్ , రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 380-381)

## 123వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము పుడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

# జుమా ప్రసంగము

మాకు సంతానము కలుగబోవుచున్నది కావున మాకు కల్గబోవు సంతానం కోసం లేదా ఇప్పుడున్న సంతానం కోసం దుఆ చేయగలరని చాలా మంది స్త్రీ, పురుషులు లేఖలు వ్రాస్తుంటారు, లేదా భేటి సమయంలో స్వయముగా దుఆల కోసం ధరఖాస్తు చేస్తుంటారు. పుట్టబోవు సంతానం కోసం ఏ విధముగా దుఆలు చేయాలని, లేదా మాకు పిల్లలున్నారు, వారు బాల్యము నుండి యవ్వన దశలోకి అడుగు వేయుచున్నారు, వారి సంస్కరణ పట్ల చింతన కలదు. కావున మా పిల్లలు సంస్కరించ బడుటకు, మా పిల్లలు సన్మార్గముపై నడుచుటకు, పుణ్య కార్యములపై స్థిరంగా యుండుటకు మేము ఏ విధముగా దుఆలు చేయవలెనని అనేకులు ప్రశ్నిస్తుంటారు.

ఒక చోట హ్రజత్ జకరియ్యా అలైహివస్సలాం ద్వారా దుఆ నేర్పించేను. ఆ దుఆ ఇట్లు గలదు. رَبِّ هَبْ لِي مِن لَّدُنكَ ذُرِّيَّةً طَيِّبَةً إِنَّكَ سَمِيعُ الدُّعَاءِ (ఆలె ఇమ్రాన్:39) అనగా ఓ నా పోషకుడా! నాకు పవిత్రమైన సంతానము ప్రసాదించుము. నిశ్చయముగా నీవు ప్రార్థనలను అంగీకరించువాడవు. నేను దుఆలు ఆలకిస్తానని ఇచట అల్లాహ్ తాలా స్వయముగా చెప్పుకొనెను. కావున ఓ అల్లాహ్! నీవు దుఆలను వినువాడవు కనుక మా దుఆలను ఆమోదించి, మాకు పవిత్ర సంతానమును కలిగించుమని మీరు కూడ వేడుకోగలరు.

"సంతాన పరీక్ష చాలా పెద్ద పరీక్ష, ఒకవేళ సంతానం సత్పుర్షులైనచో ఇక మరే విషయంలో చింతించ వలసిన అవసరం లేదు. స్వయముగా అల్లాహ్ తాలాయే ఈ విధముగా తెల్పుచున్నాడు. وَهُوَ يَتَوَلَّى الصَّالِحِينَ (ఆరాఫ్: 197). అనగా అల్లాహ్ తాలాయే స్వయముగా సత్పుర్షుల సంరక్షకుడు, పోషకుడు. ఏ వ్యక్తి తన ఆలోచనలను, తన అభిప్రాయములను అల్లాహ్ తాలా ఆలోచనలకు, అభిప్రాయములకు అనుగుణముగా మార్చుకొనునో అట్టి వ్యక్తి తన సంతానము పట్ల సంతృప్తి చెందును. కావున వారు సన్మార్గంలో నడుచుటకు కావలసిన శక్తి సామార్థ్యముల కోసం దుఆలు చేయాలి, ప్రయత్నించాలి. అప్పుడే అల్లాహ్ తాలా వారి పోషకుడిగా, సంరక్షకుడిగా బాధ్యతలు చెపట్టును.

"ప్రజలు సంతానమును కోరుకుంటారు. కాని ధార్మిక సేవకులు కావాలనే ఆకాంక్షతో గాకుండా కేవలం ప్రపంచములో వారి కొరకు వారసులుగా కావాలని కోరుకుంటారు. వారికి సంతానం కల్గినప్పుడు వారి సంస్కరణ పట్ల చిత్త శుద్ధి చూపరు. వారి విశ్వాసాలను సరిదిద్దుటకు ప్రయత్నించరు, ధర్మము నేర్పుట కూడ అనివార్యమని భావించరు. వారి గుణగణాలు ఏ మాత్రం సవరించరు.'

మనలోని ప్రతి ఒక్కరు తమ సంతానము కొరకు ఆదర్శముగా నిలువవలెను. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చు ప్రతిజ్ఞను పూర్తి చేయువారమగునట్లు అల్లాహ్ తాలా అనుగ్రహించు గాక! ఇతలరు వైపు చూచే అలవాటు కొందరి కుందును కనుక ఇతరులు ఎలా యున్నారని ఇతరుల వైపు చూచే బదులు తమ సంస్కరణ పట్ల శ్రద్ధ చూపవలెను. అప్పుడే మనము పుణ్య సంతానము ముందుకు నడిపించగలము. నిష్టాపరతపై నడుచువారగుదుము గాక! తమ సంతానము కొరకు శాశ్వతముగా దుఆలు చేయువారగుదుము గాక! అల్లాహ్ తాలా మన సంతానమును సదా మన కొరకు మనశ్శాంతిగా మార్చును గాక! అనంతరం ఈ పరంపంర మున్ముముందుకు కొనసాగును గాక! (ఆమీన్)

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్**
**క్రీ.శ. 14 జులై 2017 ( 14 వఫా 1396 హి.షు) తేదీన బైతుల్ ఫుతుహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ـ مٰلِكِ يَوْمِ الدِّينِ ـ
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ـ
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ـ

మాకు సంతానము కలుగబోవుచున్నది కావున మాకు కల్గబోవు సంతానం కోసం లేదా ఇప్పుడున్న సంతానం కోసం దుఆ చేయగలరని చాలా మంది స్త్రీ, పురుషులు లేఖలు వ్రాస్తుంటారు, లేదా భేటి సమయంలో స్వయముగా దుఆల కోసం ధరఖాస్తు చేస్తుంటారు. పుట్టబోవు సంతానం కోసం ఏ విధముగా దుఆలు చేయాలని, లేదా మాకు పిల్లలున్నారు, వారు బాల్యము నుండి యవ్వన దశలోకి అడుగు వేయుచున్నారు, వారి సంస్కరణ పట్ల చింతన కలదు. కావున మా పిల్లలు సంస్కరించ బడుటకు, మా పిల్లలు సన్మార్గముపై నడుచుటకు, పుణ్య కార్యములపై స్థిరంగా యుండుటకు మేము ఏ విధముగా దుఆలు చేయవలెనని అనేకులు ప్రశ్నిస్తుంటారు.

తమ పిల్లలకు ఏ విధముగా శిక్షణ నివ్వాలి, ఏ విధముగా వారి శిక్షణ వైపు శ్రద్ధ చూపాలనే ఆలోచన మరియు చింతన అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ప్రతి అహ్మదీయునికి గలదు. నేటి కాలంలో ప్రాపంచిక కోరికలు ప్రతి ఒక్కరిని ఆవహించినప్పటికి, కేవలం మనము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించడం వలనే మన పిల్లల ప్రాపంచిక శ్రేయస్సుతో పాటు వారి ఆధ్యాత్మిక శ్రేయస్సు గురించి చింతించు ఆలోచనలు మనకు కల్గుచున్నవి. దీనిని కూడ మన అహ్మదీయులపై కురుస్తున్న అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం, ఉపకారంగా చెప్పుకోవచ్చును.

అంతేగాకుండా ఒకవేళ ముసల్మానులు ఆచరించడం ప్రారంభించినచో పిల్లలు జన్మించక ముందు నుండి ఆ తరువాత ఆ పిల్లలు వివిధ దశలను దాటునంత వరకు కావలసినంత సంస్కరణను అల్లాహ్ తాలా పవిత్ర ఖురన్‌లో వివిధ చోట్ల దుఆల రూపంలో నేర్పించి, సంస్కరణ పద్ధతిని తెలిపి, తల్లిదండ్రులకు వారి బాధ్యతల గురించి సూచించి ముస్లిములమైన మనపై అల్లాహ్ తాలా ఉపకారము చేశాడు. మనము దుఆ చేయువారమైనచో, ఈ పద్ధతి ప్రకారముగా మన జీవితము గడుపువారమైనచో, తమ సంతాన సంస్కరణ వైపు శ్రద్ధ చూపినవారమైనచో, ఒక పుణ్య సంతానమును ముందుకు పంపువారమగుదుము.

పిల్లల సంస్కరణ ఏదో సులభమైన విషయము కాదనుకోండి. నేడు అడుగడుగున షైతాన్ సృష్టించిన ఆ శక్తులు వివిధ రకాలలో ప్రతి రోజు మన ముందుకు వస్తున్నందున ఇది చాలా కష్టమైన పని. కాని అల్లాహ్ తాలా దుఆలు, పద్ధతులు నేర్పినందున మనము కోరినచో స్వయముగా

తమ పిల్లలను షైతాన్ దాడుల నుండి రక్షించుకోగలము. కాని ఇందుకు క్రమం తప్పకుండా దుఆలు చేయవలెను, ఒక విశ్వాసి నిరాశ చెందుతూ, అలసిపోయి, భయభ్రాంతులకు లోనై, నిరాశ చెందకుండా అల్లాహ్ తాలా సహాయమును ఆర్జించవలెను, అందుకై శ్రమించవలెను, ప్రయత్నించ వలసిన అవసరము కూడ ఎంతైన గలదు. అల్లాహ్ తాలాతో అనుబంధమును పెంచుకొని తమను, తమ పిల్లలను షైతాన్ దాడుల నుండి కాపాడుకుంటాడని నమ్మవచ్చును.

ఒక మిత్రుడు నిరాశతో, ఆందోళన చెందుతూ వ్రాసిన ఒక ఉత్తరం గత వారం నాకు అందినది. నేటి ప్రపంచము డబ్బును సంపాదించుటకు పరుగెడుచున్నది. అవలక్షణాలు అధికముగా వ్యాపిస్తున్నవి, రకరకాల మత్తు మందులను విచ్చల విడిగా సేకరిస్తున్నారు, సమాజంలో రోజురోజుకు అన్యోన్యత కనుమరుగవుచున్నది. అందుకే నేను వివాహం చేసుకున్నా కూడ సంతానోత్పత్తి నుండి దూరముండాలని ఆలోచిస్తున్నానని అందులో ఆ మిత్రుడు వ్రాసెను. ఇది ఎంతో నిరాశపూరితమైన ఆలోచన. అనగా అతడు షైతాన్‌తో పోరాడలేక, సర్వశక్తుల కల్గినదని భావిస్తూ ఈ విధముగా ఆలోచించడం జరుగుతుంది. దీనిని బట్టి చూసినచో పిల్లల సంరక్షణ కోసం మనము చేయు దుఆలను స్వీకరించుటకు, మన ప్రయత్నాలకు ఫలితములు చేకూర్చుటకు, మనము ఎన్ని దుఆలు చేసిన, ఎన్ని ప్రయత్నాలు చేసినా మనలను, మన పిల్లలను షైతాన్ దాడుల నుండి కాపాడుటకు దేవునిలో ఎలాంటి శక్తులు లేవని అర్థం. (నవూజ్ బిల్లాహ్) .మొత్తానికి మనము ఇతర పదాలలో షైతాన్ అనుచరులకు స్వతంత్రమును చేకూర్చిన వారమగుదుము. అలా అయినచో విశ్వాసుల సంతానం నెమ్మది నెమ్మదిగా క్షీణించిపోవును. ఇది ఎంతో భయంకరమైన, నిరాశ పూరితమైన ఆలోచన. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు వారి ఆలోచనలు ఈ విధముగా ఉండకూడదు, ఉండరాదు.

ఏ విప్లవమును సృష్టించుటకు అల్లాహ్ తాలా తరుపున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పంపబడినారో దానిలో భాగస్వాములగుటకు తమ సర్వ శక్తులను, సామర్థ్యములను వినియోగించవలెను, తమ సంతానములో కూడ అదే స్ఫూర్తిని నింపవలెను, మన ఉద్దేశముల కొరకు దుఆలు కూడ చేయవలెను. సమాజములో గల ఈ మలినములన్నిటిని లెక్క చేయకుండా మనము షైతాన్‌కు విజయము వరించకుండ ఉండుటకై మనము మన సంతానమును తీర్చిదిద్దవలెను. ఇన్‌షా అల్లాహ్. ప్రపంచములో అల్లాహ్ తాలా సామ్రాజ్యమును ఏర్పాటు చేయుటకు ప్రయత్నించవలెను.

కావున మనకు నిరాశ చెందవలసిన అవసరమే లేదు. ఒక గట్టి నిర్ణయంతో అల్లాహ్ తాలా చూపిన మార్గములను అనుసరించవలసిన అవసరము మాత్రమే గలదు. ప్రయోజకమైన సంతానము కొరకు అల్లాహ్ తాలా మనకు పవిత్ర ఖుర్‌ఆన్‌లో దుఆలు నేర్పించినాడు.

ఒక చోట హజ్రత్ జకరియ్యా అలైహివస్సలాం ద్వారా దుఆ నేర్పించేను. ఆ దుఆ ఇట్లు గలదు.
رَبِّ هَبْ لِيْ مِنْ لَّدُنْكَ ذُرِّيَّةً طَيِّبَةً اِنَّكَ سَمِيْعُ الدُّعَآءِ (ఆలె ఇమ్రాన్:39)
అనగా ఓ నా పోషకుడా! నాకు పవిత్రమైన సంతానము ప్రసాదించుము. నిశ్చయముగా నీవు ప్రార్థనలను అంగీకరించువాడవు. నేను దుఆలు ఆలకిస్తానని ఇచట అల్లాహ్ తాలా స్వయముగా చెప్పుకొనెను. కావున ఓ అల్లాహ్! నీవు దుఆలను వినువాడవు కనుక మా దుఆలను ఆమోదించి, మాకు పవిత్ర సంతానమును కలిగించుమని మీరు కూడ వేడుకోగలరు.

కావున పవిత్ర సంతానపు కోరిక కలిగినచో అందుకు దుఆ కూడ చేయవలెను. కాని దీనికి తోడు తల్లిదండ్రులు కూడ పవిత్ర ఆలోచనలు కల్గి ఉంటూ, సత్కార్యములను కొనసాగించాలనే సంకల్పమును కలిగి యుండవలెను. సందేశహరుల, సత్యవంతుల లక్షణములను అవలంభించవలసిన అవసరమున్నది. కొన్ని సార్లు తల్లులు కూడ ధార్మిక విషయముల వైపు శ్రద్ధను కనబర్చుతుంటారు. దైవారాధనలో సల్పుతుంటారు కాని తండ్రులు వీటికి దూరముగా ఉంటారు. మరి కొన్నిచోట్ల పురుషులు తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పటికి స్త్రీలు తమ బాధ్యతలను నిర్వర్తించరు. పిల్లలు ప్రయోజకులు కావడం కోసం, ప్రపంచములో గల దురలవాట్ల నుండి దూరముండడం కోసం, పిల్లలు కావలనే కోరిక కలుగ ముందే, పిల్లలు జన్మించక ముందే తల్లి, దండ్రులు ఇరువురు సత్కార్యములను ఆచరిస్తుండాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అనుచర వర్గీయులకు చెందిన ఒక సంఘటన మన ముందు గలదు. ఒక అనుచరుడు తనకు సంతానం కలగడం కోసం దుఆ చేయమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు విన్నవించడం జరుగుతుంది. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి కోసం దుఆ చేయుటకు ముందు వారికి ఒక షరతు విధించెను. ఆ షరతు ఏమిటనగా తనలో ఉన్నతమైన మార్పును ఏర్పర్చుకోవడం. వాస్తవానికి ఆ వ్యక్తి అహ్మదీయుడు కూడ కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ పరంపరలో చేరలేదు. కాని బహుశా అతనిలో ఏదో సద్గుణం ఉన్నందున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి కోసం దుఆ చేసిరి. ఆ వ్యక్తి మున్షి ఆతా ముహమ్మద్ గారు. వారే తమ గురించి స్వయముగా ఇలా చెప్పిరి. నేను అహ్మదియేతరుడిని, పైగా ధార్మిక సాంప్రదాయము నుండి దూరము ఉన్నవాడిని. ఒక మిత్రుడు అహ్మదియ్యత్‌ను గూర్చి ప్రచారం చేసేవాడు. అయినా కూడ నేను అహ్మదియ్యత్ పట్ల ఏనాడు శ్రద్ధ చూపలేదు. ఒకరోజు ఆ మిత్రుడు నా వెంట పడి నేను చెప్పే విషయంను గూర్చి శ్రద్ధతో ఆలోచించుమని ఒత్తిడి పెంచెను. అందుకు మంచిది, ఒకవేళ నీవు చెప్పునది ఆలోచించవలసి యున్నచో ముందుగా నా కోసం మీరు దుఆ చేయండి, ఆ తరువాత నీవు చెప్పిన విషయంను గూర్చి నేను ఆలోచిస్తానని అతనికి సమాధానం ఇచ్చాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆల స్వీకరించబడును అని మీరు చెప్పుచున్నారు కావున నా కోసం దుఆ చేయగలరని వారికి నా తరుపున విన్నవించండి. దుఆ ఏమిటనగా నాకు ముగ్గురు భార్యలు, కాని ఆ ముగ్గురిలో ఎవరికి సంతానం కల్గలేదు. సంతానం కోసం ఒకరి తరువాత మరొకరిని నేను వివాహం చేసుకున్నాను. కావున నా మొదటి భార్య ద్వారనే మాకు ఒక కుమారుడు జన్మించుటకు దుఆ చేయగలరని విన్నవించుమని కూడ సమాధానం ఇచ్చాను. మరల వారిట్లు తెల్పిరి: నా మిత్రుడు నా తరుపున హజ్రత్ గారికి లేఖ వ్రాసిరి. కొంత కాలం తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మీ కోసం దుఆ చేశారని హజ్రత్ అబ్దుల్ కరీం సయాల్కొట్ గారి నుండి సమాధానం వచ్చినది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మీ కోసం దుఆ చేశారు, మీకు కుమారుడు జన్మిస్తాడని కూడ తెల్పినారు కాని మీరు హజ్రత్ జకరియ్యా ప్రవక్త వలే ప్రాయశ్చిత్తం చేయవలను అనే షరతును విధించారని ఆ సమాధాన లేఖలో పేర్కొనబడినది. మున్షి గారు మరల ఇట్లు తెల్పిరి; ఆ రోజులలో నేను అధార్మికుడిని, విచ్చల విడిగా జీవితం కొనసాగిస్తున్న వాడిని, మద్యం సేవించేవాడిని, మహిళతో అక్రమ సంబంధాలు కొనసాగించే వాడిని, లంచం తీసుకోవడంను నేను ఒక సాధారణ విషయంగా భావించేవాడిని, అలాంటి నాకు జకరియ్యా ప్రవక్త చేసిన ప్రాయశ్చిత్తంను గూర్చి ఏమి తెలుస్తుంది. హజ్రత్ జకరియ్యా

ప్రవక్త చేసిన ప్రాయశ్చిత్తంను గూర్చి తెలుసుకొనుటకు మస్జిద్‌కు వెళ్ళగా ఈ త్రాగుబోతు వ్యక్తి ఎక్కడి నుండి వచ్చాడని మస్జిద్ ఇమాం విచిత్రముగా చూసెను. మొత్తానికి నేను ఇమాం గారిని ప్రశ్నించగా వారు నా ప్రశ్నకు సమాధానం చెప్పలేక పోయిరి. ఆ తరువాత ఆ అహ్మదీయ మిత్రుడైనా మౌల్వీ ఫతహ్ దీన్ గారి వద్దకు వెళ్ళి హజ్రత్ జకరియ్యా ప్రవక్త చేసిన ప్రాయశ్చిత్తము ఏమిటని ప్రశ్నించగా వారు అధార్మికతను వీడడం, స్వార్జితమును భుజించడం, నమాజ్‌లు సల్పుచూ, ఉపవాస దీక్షలు కొనసాగించడం, అదిక సమయం మస్జిద్‌లోనే గడపడమని సమాధానం ఇచ్చిరి. వారి సమాధానం విన్న తరువాత నేను కూడ అలానే నడుచుకోసాగాను. మద్యం సేవించడం వీడాను, లంచం తీసుకోవడం మరిచాను, నమాజ్‌లు సల్పడం, ఉపవాస దీక్షలు కొనసాగించడం ప్రారంభించాను. నేను ఈ విధముగానే ఒక నాలుగు, ఐదు నెలలు నడుచుకున్నానో లేదో ఒక రోజు నా భార్య ఏడ్వడం ప్రారంభించింది. నా భార్యను ఒక మంత్రసానికి చూపగా బహుశా తల్లి కాబోవుచున్నదని తెల్పినది. ఈ విషయం వినగానే నేను హజ్రత్ గారితో దుఆ చేయించాను, బహుశా ఆ దుఆకు ఇది ఒక నిదర్శనం కావచ్చునని ఆమెతో అన్నాను. అనుమానించ వలసిన విషయం ఏమి లేదు, కొన్ని నెలలు గడిచిన తరువాత గర్భవతి లక్షణాలు బహిర్గతమడం జరిగినవి. అందుకని మాకు ఒక కుమారుడు జన్మించును, అతడు అందముగా, ఆరోగ్యముగా ఉండునని నేను చుట్టు ప్రక్కల వారికి తెల్పినాను. అదే విధముగా కుమారుడు జన్మించినాడు. ఆ తరువాత నేను బైఅత్ చేసినాను, నా తరువాత మా ప్రాంతములో అనేకులు బైఅత్ చేసిరి.

(సేకరణ: సీరతుల్ మహ్ది, సంపుటి 1, పుట 220- 221, ఉల్లేఖనం 241)

అల్లాహ్ తాలా ఎవరికైన అంతిమ ఫలం ఉత్తమముగా ప్రసాధించ దలుచుకున్నచో వారికి కల్గిన సంతానం ద్వారా లేదా సంతానపు ఆకాంక్ష ద్వారా వారిలో ఒక స్వచ్ఛమైన, పవిత్రమైన మార్పుకు శ్రీకారం చుట్టించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కూడ వారు చేసినటు వంటి దుఆకు సత్ప్రవర్తనను నిబంధనగా సూచించిరి. మొత్తానికి మనము హజ్రత్ జకరియ్యా అలైహిస్సలాం దుఆను చేసినప్పుడు మనలో వారి వలే మార్పును కూడ కల్గించుకోవలెను.

కాని ఈ విషయంలో నేను మరొక సంఘటనను గూర్చి తెల్పదలుచుకున్నాను. మాకు ఒక కుమారుడు లేదా సంతానం కల్గుటకు దుఆ చేసినచో నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించెదనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని మరొక వ్యక్తి వేడుకొనిరి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నేను మసీహ్ మౌవూద్ నని ప్రకటించుకున్నాను గాని, ప్రజలకు సంతానం కల్గించుటకు అవతరించానని ప్రకటణ చేసుకోలేదని సమాధానం ఇచ్చిరి.

(సేకరణ: మల్ఫూజాత్ సంపుటి 9, పుట 115, ప్రచురణ 1985)

ఇతని పరిస్థితులు పైన పేర్కొనబడిన వ్యక్తి కన్న పూర్తి భిన్నముగా ఉన్నవి. మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు అవతారులు, కావున ఈ నిబంధన అతని తప్పటడుగుకు కారణం కావచ్చునని వారు గ్రహించిరి. కాని పైన పేర్కొనబడిన వ్యక్తిలో ఏవో సద్గుణాలు ఉన్నందు వలన అల్లాహ్ తాలా అతనికి అంతిమ ఫలితమును ఉన్నతముగా అనుగ్రహించ దలుచుకున్నాడు కావున అతని కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు దుఆ చేయుటకు ప్రేరణ కల్పించగా, వారు (అ) అల్లాహ్ తాలాతో విషయం తెలుసుకొని అట్టి వ్యక్తికి కుమారుడు జన్మించునని శుభవార్తనిచ్చిరి. ప్రతి పనికి ప్రతి వస్తువును నిబంధనగా విధించలేమనే విషయమును ఇక్కడ అందరు గుర్తించాలి. అహ్మదియ్యత్‌ను స్వీకరింప జేయడం కోసం దుఆను షరతుగా విధించలేము. మా ఫలాన పని జరిగినచో మేము అహ్మదియ్యత్‌ను స్వీకరించెదమని కొన్ని సందర్భాలలో కొందరు నాకు కూడ ఉత్తరములు వ్రాస్తుంటారు. ఇలాంటి షరతులు విధిస్తు అహ్మదియ్యత్‌ను స్వీకరించినచో అది ధార్మికత అనబడదు. తమ షరతుల ద్వారా అల్లాహ్ తాలాను అంగీకరింప జేసుకోవడం అంటారు. అల్లాహ్ తాలా షరతులతో ఎవరికి సన్మార్గమును చూపడు. మనమే సన్మార్గముపై నడుచుకోవాలి గాని మనము నిర్దేశించిన బాటలో అల్లాహ్ తాలా నడవడు. మొత్తానికి నేను ముందే తెల్పినట్లు మనకు సంతానం కావాలనే కోరిక మనకు కల్గినప్పుడు మనలో కూడ శ్రేష్టమైన మార్పును కల్గించుకోవాలి.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో హజ్రత్ జకరియా పేరున ఈ దుఆను గూర్చిన ప్రస్తావన గలదు. "**రబ్బి లా తజర్నీ ఫర్దన్ వ అంత ఖైరుల్ వారిసీన్**" (అన్బియా :90) అనగా ఓ మా పోషకుడా! నన్ను ఒంటరిగా వీడకుము, సర్వ వారసులలో నీవు ఉత్తముడవు. ఈ దుఆలో కూడ ఉత్తమ వారసుడవు అని అల్లాహ్ తాలాను అన్నప్పుడు వారసులు కావాలని, అది కూడ కేవలం ప్రపంచిక విషయులలో వారసులు కావాలని మాత్రమే సంతానమును కోరకూడదు. ధర్మమునకు ప్రాపంచికమముపై ప్రాధాన్యతనిచ్చే వారసులు అల్లాహ్ తాలా తరుపున కలుగవలెను. తాము స్వయముగా ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చే వారే ఇలాంటి దుఆ చేయగలుగుతారు. ప్రాపంచికములో నిమగ్నమైన వ్యక్తి సత్యవారసులను ఎలా అడగగలడు. కొందరు మహిళలు తమ స్వాభావిక ఆకాంక్ష మేరకు సంతానం కోరుకుంటారు, మరి కొందరు భర్త ఆశ మేరకు సంతానమును ఆశిస్తుంటారు. ఇలాంటి ఆకాంక్షలు, ఆశల వలన కల్గిన సంతానం అనేక సార్లు ఆపదలకు కారకులగుదురు. సంతానంను కోరుకోవడం మంచిదే. కాని పుణ్య వారసులు కలగాలని దుఆ చేయవలెను.

సంతానంను కేవలం వారసత్వం కోసమే కాకుండా, ధార్మికముపై నడుచుకొనుటకు, సత్కార్యములను కొనసాగించుటకు గల సేవా దృక్పథంతో సంతానంను కోరుకోవాలనే విషయమును తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఇట్లనిరి: "సంతాన పరీక్ష చాలా పెద్ద పరీక్ష, ఒకవేళ సంతానం సత్పుర్షులైనచో ఇక మరే విషయంలో చింతించ వలసిన అవసరం లేదు. స్వయముగా అల్లాహ్ తాలాయే ఈ విధముగా తెల్పుచున్నాడు. وَهُوَ يَتَوَلَّى الصّٰلِحِيْنَ (ఆరాఫ్: 197). అనగా అల్లాహ్ తాలాయే స్వయముగా సత్పుర్షుల సంరక్షకుడు, పోషకుడు. ఒకవేళ సంతానం దుర్మార్గులైనచో వారికి లక్షల రూపాయల సంపదనను ఆస్థిగా సమకూర్చి అప్పగించినను వారు దురలవాట్లకు ఖర్చు చేసి, బిచ్చగాళ్ళుగా మారుతారు. ఫలితముగా వచ్చే కష్టాలకు, బాధలకు వారు గురి అవుతుంటారు. ఏ వ్యక్తి తన ఆలోచనలను, తన అభిప్రాయములను అల్లాహ్ తాలా ఆలోచనలకు, అభిప్రాయములకు అనుగుణముగా మార్చుకొనునో అట్టి వ్యక్తి తన సంతానము పట్ల సంతృప్తి చెందును. కావున వారు సన్మార్గంలో నడుచుటకు కావలసిన శక్తి సామర్థ్యముల కోసం దుఆలు చేయాలి, ప్రయత్నించాలి. అప్పుడే అల్లాహ్ తాలా వారి పోషకుడిగా, సంరక్షకుడిగా బాధ్యతలు చెపట్టును. ఒకవేళ వారు దుర్మార్గమును అవలంభించినచో నరకాగ్నికి బలి అయ్యేదరు. వారిని గూర్చి ఏ మాత్రం పట్టించుకోడు."

మరొక చోట ఈ సంతానంను గూర్చిన అంశంను చర్చిస్తూ ఇట్లు ఉపదేశించిరి:" కావున స్వయముగా మీరు కూడ సత్పుర్షులుగా మారుము, సత్కార్యములో, నిష్టాపరతలో మీ సంతానం కోసం మీరు ఒక

ఆదర్శవంతులుగా మారుము. మీ సంతానంను కూడ ధార్మికులుగా, ధర్మబద్ధులుగా తీర్చిదిద్దుటకు దుఆలు చేయుము, ప్రయత్నించుము. వారికై ధనమును సమకూర్చడం కోసం ఎంతగా శ్రమించగలవో అంతే స్థాయిలో ఈ విషయంలో కూడ శ్రమించగలరు."

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 109, ప్రచురణ, 1985)

మానవుడు తమ సంతానం కోసం ప్రాపంచికముగా ఎంతగా శ్రమించునో అదే స్థాయిలో తమ సంతానాన్ని ధార్మికముతో అనుసంధానం చేయుటకు, వారికి ధర్మమును నేర్పించుటకు, వారికి ధార్మిక శిక్షణ ఇప్పించుటకు శ్రమించవలెను. ప్రాపంచికముగా ఎక్కువగా శ్రమిస్తారు, ధార్మిక విషయంలో చాలా తక్కువగా శ్రమిస్తారు. అందుకే కొందరికి వారి సంతానం వలన కష్టాలు ఎదురవుతుంటాయి. ఇబ్బందులలో చిక్కుకుంటారు.

మరల వారిట్లనిరి. ప్రజలకు సంతాన కోరిక కల్గుతుంది, " కాని కొన్ని సార్లు తమ ఆస్తి పాస్తులకు వారసులు కావలెనని ధనవంతులు కోరుకోవడంను మనము వింటూనే ఉంటాము. తద్వారా వారి ఆస్థి, పాస్తులు ఇతరులకు చెందకుండా ఉండునని వారు భావించెదరు. కాని వారు చనిపోయిన తరువాత వారసులెవరో, బంధువులెవరో ఎవరికి తెలుసు." అందరు పరులైపోతారు. మరల ఇట్లనిరి: కావున " ధార్మిక సేవకై సంతానము కావలెనని కోరుకోవలెను."

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 110, ప్రచురణ 1985)

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో మనకు ఈ దుఆను కూడ నేర్పించెను. " **వ అస్లీలీ ఫీ జుర్రియ్యతీ ఇన్నీ తుబ్తూ ఇలైక వ ఇన్నీ మినల్ ముస్లిమీన్** " ( అహ్ఖాఫ్: 16) అనగా నా కొరకు నా సంతానమును కూడ సంస్కరించుము. నిశ్చయముగా నేను నీ వైపే తిరిగివచ్చెదను. నిస్సందేహముగా నేను విధేయులలోని వాడను. ఇక్కడ సంతాన సంస్కరణ కోసం దుఆ గలదు. కాని వెంటనే నిశ్చయముగా నేను నీ వైపే తిరిగివచ్చెదను. నిస్సందేహముగా నేను విధేయులలోని వాడననే అంగీకారము కూడ గలదు.

కావున సంతానము కొరకు దుఆ చేసినప్పుడు అల్లాహ్ తాలా ఆదేశములను ఆచరిస్తూ, అతని పట్ల సంపూర్ణ విధేయతను ప్రదర్శించడం అనివార్యమగును, అప్పుడే దుఆ ఆమోదించబడును. కావున సంతానపు సంస్కరణ విషయంలో తల్లిదండ్రులకు ఇరువురికి చాలా పెద్ద బాధ్యతను అప్పగించడం జరిగింది. కావున వారి ఉత్తమమైన శిక్షణ కోసం, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం క్రమం తప్పకుండా దుఆలు చేయవలసి ఉంటుంది. పైగా తల్లిదండ్రులు తమ సంతానం కోసం ఆదర్శవంతులుగా నిలువలెను. ఒకవేళ అల్లాహ్ తాలా బోధనలకు విరుద్ధముగా తల్లి దండ్రుల ఆచరణ ఉన్నచో, పిల్లలకు చేసే ఉపదేశంనకు భిన్నముగా తల్లిదండ్రుల నడవడిక ఉన్నచో వారి సంస్కరణ కోసం చేయు దుఆలో సదుద్దేశము లేదని అర్థం. అందుకు అనుగుణముగా తల్లి దండ్రుల ఆచరణ లేనిచో మేము మా పిల్లల కొరకు ఎన్నో దుఆలు చేశాము అయినను మా సంతానము సన్మార్గమును అవలంభించ లేదు, పైగా మమ్ములను ఆపదలో పడవేసినదని చేసే ఫిర్యాదు అంగీకరింపబడదు.

మరల అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఒక గొప్ప సంక్షిప్త దుఆను నేర్పించెను. షైతాన్ దాడుల నుండి కాపాడబడాలని కోరుకునేవారు, కాపాడబడుదురు. కరుణామయుడైనా దేవుని దాసులుగా మారాలని కోరుకునేవారిలో ఉండే విశిష్ట లక్షణాలలో ఒక లక్షణం వారు ఈ విధముగా దుఆ చేస్తారు. **రబ్బనా హబ్‌లనా మిన్ అజ్‌వాజినా వ జుర్రియ్యాతినా ఖుర్రత ఆయినిన్ వజ్ అల్నా లిల్ ముత్తఖీమా ఇమామా** (అల్ ఫుర్కాన్ : 75) అనగా ఓ మా ప్రభవు! మాకు మా జీవిత సహచరుల నుండి, మా సంతానము నుండి మా కళ్లకు చల్లదనమును ప్రసాదించుము. మమ్ము నిష్టాపరులకు మార్గదర్శకులుగా (ఇమామ్) చేయుము. సంతానము గురించి, తమ సహచరుల గురించి స్త్రీ, పురుషులు ఇరువురు కూడ ఈ దుఆను చేయవలెను. స్త్రీ,పురుషులు సత్య సంతానమును కోరుచూ దుఆ చేసినప్పుడు వారికి సంతానం కలుగడంతో వారి బాధ్యత నెరవేరదు. తల్లి కూడ, తండ్రి కూడ, భార్య కూడ, భర్త కూడ తమ తమ పరిధిలో పర్యవేక్షకులు, సన్మార్గులు. కావున తాము స్వయముగా నిష్టాపరతను పాటిస్తూ, తమ సంతానం కోసం దుఆ చేస్తూ, తమ కర్మలను చక్కదిద్దుకోవలసి ఉండును.

మరొక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ సూక్తిని వివరిస్తూ ఇట్లనిరి." పవిత్ర ఖుర్ఆన్ వివాహం యొక్క మరో ఉద్దేశమును తెల్పుచూ ఈ విషయము వైపునకు మన శ్రద్ధను కల్గించినది. అదేమనగా, **రబ్బనా హబ్‌లనా మిన్ అజ్‌వాజినా వ జుర్రియ్యాతినా ఖుర్రత ఆయినిన్ వజ్ అల్నా లిల్ ముత్తఖీమా ఇమామా** (అల్ ఫుర్కాన్ : 75) విశ్వాసి ఎల్లప్పుడు ఈ దుఆను చేస్తుంటాడు. అనగా, ఓ మా ప్రభవు! మాకు మా జీవిత సహచరుల నుండి, మా సంతానము నుండి మా కళ్లకు చల్లదనమును ప్రసాదించుము. మమ్ము నిష్టాపరులకు మార్గదర్శకులుగా (ఇమామ్) చేయుము."

(ఆర్య ధర్మ్, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 23)

ఇచట మరల తల్లి దండ్రులకు ఈ దుఆ చేసుకుంటూ తమను ఇమాంగా తీర్చిదిద్దుటకు కావలసిన విధముగా తమ కర్మలను సవరించుకోవాలని సూచించడం జరిగింది. ఇమాం అనగా మనము ఇతరులకు మన ఆచరణల ద్వారా ఆదర్శముగా నిలవడం. అందుకే అల్లాహ్ తాలా ఒకవేళ మీరు ఉజ్వల భవిషత్తు గల సంతానంను కోరుకున్నచో మీ కర్మలను సరిదిద్దుకొనుమని పవిత్ర ఖుర్ఆన్‌లో పదే పదే నచ్చజెప్పడం జరిగింది.

సంతానం కావాలనే కోరిక ఎందుకు కల్గుతుంది?. ఎందుకు కలగాలి?. సంతానంను కోరుకునే సమయంలో కూడ మానవ జన్మ ముఖ్యోద్దేశమును దృష్టిలో పెట్టుకోవాలి. లేదా సంతానం కల్గిన సమయంలో నైన గుర్తుంచుకోవాలి. తమ కర్మలను సవరించుకొనుటకు ప్రయత్నించాలి. పుణ్యాత్ములు జన్మించడం కోసం తమ సంస్కరణ కోసం చింతించవలెను. అంతేగాని కేవలం ఆస్థి, పాస్థుల కోసం, వారసత్వం కోసం మాత్రము సంతానాన్ని ఆశించకూడదు. ఈ దుఆను ఏ క్రమములో, ఏ విధముగా చేయాలో తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: " సంతానం కావాలనే కోరిక ఎందుకు కల్గుతుందని మానవుడు ఒక్కసారి ఆలోచించాలి. ఎందుకనగా ఆ కోరికను కేవలం బాహ్యమైన క్రియలకే అనగా ఆకలి వేయడం, దప్పిక వేయడం వంటి వాటి వరకే పరిమితం కాకుండా చూసుకోవాలి. కాని అలా కాకుండా ఒక ప్రత్యేక ఉద్దేశము కొరకు కోరిక కల్గుచున్నచో అందుకై తమ సంస్కరణ గూర్చి ఆలోచించుకోవాలి. అల్లాహ్ తాలా మానవున్ని కేవలం తనను ఆరాధించుటకు మాత్రమే సృష్టించెను. ఈ విషయమును ఈ విధముగా తెలుపెను. **వ మా ఖలక్తుల్ జిన్నా వల్ ఇన్సా ఇల్లా లియఅబుదూన్** (అజ్జారియాత్: 57). అలాంటప్పుడు మానవుడు స్వయముగా విశ్వాసుడిగా, విధేయుడిగా మారుటకు సిద్ధముగా లేనిచో పైగా తన జీవితపు లక్ష్యమును పూర్తి చేయుటకు ప్రయత్నించకుండా, ఆరాధనల హక్కును చెల్లించకుండా వ్యసనాలకు బానిసై జీవితంను గడుపుచున్నచో, పాపముల తరువాత పాపములు చేస్తున్నచో అలాంటి వ్యక్తికి సంతానపు కోరిక ఎలాంటి

ఫలితమును ఇస్తుంది. అట్టి వ్యక్తి కేవలం పాపము తలపెట్టుటకు తనకు ఒక వారసుడిని విడిచి వెళ్ళును. అతడు ఏ పాపములు తక్కువ చేశాడని అతనికి సంతానం కావలెను. అందుకే ఎప్పటి వరకైతే ఒక ధార్మికున్ని, ధార్మికబద్ధున్ని చేయాలనే ఆలోచన, అదే విధముగా దేవుని పట్ల విధేయతను ప్రదర్శిస్తూ, ధార్మిక సేవలో నిమగ్నం చేయాలనే ఆలోచన కలుగనంత వరకు సంతానం కావలని ఆశించడం ఒక వ్యర్థ ప్రాయసమే అగును, మరియు పాపముగా లెక్కించబడును. అలాంటి పరిస్థితులలో సత్పుర్షుల వారసులు అని నామకరణం చేయుటకు బదులు, దుష్టుల వారసులని నామకరణం చేయడం జరుగుతుంది. అలా కాకుండా ఒక వ్యక్తి తనను తాను సంస్కరించుకోకుండా, ధార్మిక సేవకై నేను ధార్మికత, ధర్మబద్ధత గల సంతానాన్ని కోరుకుంటున్నాని ప్రకటించుకొన్నచో వారి ప్రకటణ కేవలం నామ మాత్రపు ప్రకటణ గానే మిగిలిపోవును. ఒకవేళ అనేక రకాల వ్యసనాలకు అలవాటు పడి ధార్మిక సేవకై నేను ధార్మికత, ధర్మబద్ధత గల సంతానాన్ని కోరుకుంటున్నాని ప్రకటించుకొన్నచో, అతడు తన ప్రకటణలో అసత్యుడగును. ధార్మికత, ధర్మబద్ధత గల సంతానాన్ని కోరుకోవడానికి ముందు అతడు తనను తాను సంస్కరించుకోవలెను. తన జీవితంను పామరుల జీవితం వలే తీర్చిదిద్దుకోవలెను. అప్పుడే అతని కోరికలో ఒక అర్థం ఉంటుంది. అలాంటి వారి సంతానాన్ని సత్పుర్షుల వారసులని గర్వముగా చెప్పుకోవచ్చును. కాని ఎవరైనా తమ పేరు కోసం, తమ సంపద కోసం, తమ పేరు ప్రఖ్యాతల కోసం వారసత్వంను కోరుకున్నచో ఆ కోరిక కూడ నా దృష్టిలో అన్యారాధన క్రిందికే వచ్చును. "

మరల ఈ విషయమును తెల్పుచూ మరొక చోట ఇట్లనిరి: " సంతానం కావలని ప్రజలు అధికముగా ఆశిస్తుంటారు, వారికి సంతానం కూడ కల్గుతుంది. కాని వారు తమ సంతానపు ఉజ్వల భవిష్యత్తు కోసం, వారి శ్రేయస్సు కోసం, వారిని సన్మార్గంలో నడిపించడం కోసం, అల్లాహ్ తాలాకు విధేయులుగా తీర్చిదిద్దడము కోసం ఎలాంటి ప్రయత్నము చేయరు, అందుకు ఏ విధముగాను ఆలోచించరు. అంతేగాకా వారు శిక్షణ నిచ్చు విధానంను కూడ తెలుసుకోరు." చాలా తక్కువగా దుఆలు చేస్తుంటారు, వారి శిక్షణ కోసం చూపవలసిన శ్రద్ధను కూడ వారు చూపరు. మరల ఇట్లు తెల్పిరి: " ఈ విషయంలో నా మనస్సు ఏలా ఉన్నదనగా నేను నా పిల్లల కోసం, నా భార్య కోసం, నా మిత్రుల కోసం దుఆ చేయని నమాజ్ అంటూ ఏ ఒక్కటి కూడ లేదు. ఎంతో మంది తల్లి దండ్రులు తమ పిల్లలకు స్వయముగా చెడు అలవాట్లను నేర్పించెదరు. వారు చెడు మార్గమును అవలంభిస్తున్న ప్రారంభపు సమయంలో వారి పిల్లలను వారు హెచ్చరించక కుండా ఉంటారు. ఫలితముగా వారు రోజు రోజుకు తప్పులు చేసుకుంటూ పోతారు, వాటికి అలవాటు పడిపోతారు. " ఒకవేళ తమ పిల్లలకు బాల్యంలోనే నచ్చుజెప్పనిచో, హెచ్చరించనిచో వారు ఆ చెడు అలవాట్లకు నెమ్మది నెమ్మదిగా బానిసలైపోతారు. అందుకే ప్రారంభములోనే వారికి నచ్చుజెప్పాలి.

మరో చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి: "ప్రజలు సంతానమును కోరుకుంటారు. కాని ధార్మిక సేవకులు కావాలనే ఆకాంక్షతో గాకుండా కేవలం ప్రపంచములో వారి కొరకు వారసులుగా కావాలని కోరుకుంటారు. వారికి సంతానం కల్గినప్పుడు వారి సంస్కరణ పట్ల చిత్త శుద్ధి చూపరు. వారి విశ్వాసాలను సరిదిద్దుటకు ప్రయత్నించరు, ధర్మము నేర్పుట కూడ అనివార్యమని భావించరు. వారి గుణగణాలు ఏ మాత్రం సవరించరు." గుణగణాలకు కూడ ఒక ప్రామాణికత ఉన్నది. ఇక్కడి గుణగణాల ప్రామాణికత మరొలా ఉన్నది. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా గుణగణాల కోసం ఏర్పాటు చేసిన ప్రామాణికం ఎంతో ఉన్నతమైనది. కేవలం ప్రాపంచిక పరమైన గుణగణాల ప్రమాణికమునే మనము చూడకుండా పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా చూపిన ప్రామాణికమును, ఇస్లాం ధర్మము మన కోసం నిర్దేశించిన ప్రామాణికమును, మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు తమ ఆచరణల ద్వారా చూపి, ఏర్పాటు చేసిన ప్రామాణికమును అనుసరించుటకు మనము ప్రయత్నించాలి. సుగుణాల ఈ ప్రామాణికమునే మనము మన సంతానంలో నెలకొల్పుటకు ప్రయత్నించాలి.

మరల ఇట్లనిరి: " గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, అతి సున్నిత బాంధవ్యాలను అర్థం చేసుకోనంత వరకు విశ్వాసం పరిపూర్ణము కాజాలదు. ఈ విషయంలోనే వారు వెనుకంజలో ఉన్నచో వారు సత్కార్యములు చేయుదురని వారిపై ఎలా నమ్మకంను కుదుర్చుకోగలము. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో సంతానం ఎందుకు కావాలనే కోరికను ఈ దుఆ రూపంలో తెల్పడం జరిగింది. **రబ్బనా హబ్‌లనా మిన్ అజ్‌వాజినా వ జుర్రియ్యాతినా ఖుర్రత ఆయినిన్ వజ్ అల్నా లిల్ ముత్తఖీమా ఇమామ** (అల్ ఫుర్ఖాన్ : 75) అనగా, ఓ మా ప్రభవు! మాకు మా జీవిత సహచరుల నుండి, మా సంతానము నుండి మా కళ్లకు చల్లదనమును ప్రసాదించము. మానవుడు వ్యసనాలకు అలవాటు పడి తన జీవితంను గడనకుండా కేవలం అల్లాహ్ తాలా దాసత్వంను ఎంచుకొని జీవితంను గడిపినప్పుడు మరియు అన్ని విషయాలలో కేవలం అల్లాహ్ తాలాకే అధిక ప్రాధాన్యత ఇచ్చినప్పుడు ఈ కోరిక నెర వేరుతుంది. మరల ఈ విషయమును ఈ దుఆ ద్వారా పూర్తి చేయడం జరిగింది. అనగా, "మమ్ము నిష్టాపరులకు మార్గదర్శకులుగా (ఇమామ్) చేయుము. " ఒకవేళ సంతానము ధార్మికతుడిగా, ధార్మికబద్ధుడిగా మారినచో వారికి ఇతడు ఇమాంగా నిలుచును. మొత్తానికి ఇందులో ధార్మిక బద్ధుని గూర్చి కూడ దుఆ గలదు. "

(మల్ఫూజాత్, సంపుటి 2, పుట 370-373, ప్రచురణ 1985 లండన్)

అనగా ఈ దుఆలో కేవలం మనలనే నిష్టాపరులుగా తీర్చిదిద్దుమని అల్లాహ్ తాలాతో ప్రాధేయపడడమే గాకుండా తమ సంతానాన్ని కూడ నిష్టాపరులను చేయమని గలదు.

మరల వారిట్లు తెల్పిరి: " తమ సంతానమునకు కేవలం వారసత్వం కోసమే శిక్షణ ఇవ్వకుండా, దయామయులుగా ఉండుటకు కూడ తగిన శిక్షణ ఇవ్వవలెను. అంతేగాకా واجعلنا للمتقين اماما కు అనుగుణముగా సంతానమునకు శిక్షణ ఇవ్వవలెను. అప్పుడే వారు ధార్మిక సేవలకుగుదురు. కాని వారి సంతానం ధార్మిక సేవకులుగా మారడం కోసం ఈ దుఆ ను ఎంత మంది చేస్తున్నారు, చాలా తక్కువ మంది ఈ దుఆను చేస్తుండవచ్చును. అధికులు నిర్లక్ష్యంలోనే ఉన్నారు. అలాంటప్పుడు వారు ఎలా వారి సంతానం కోసం ఈ దుఆను చేయుదురు. అధికులు కేవలం వారసత్వం కోసమే దుఆలు చేస్తారు. ఈ ఉద్దేశము గాకుండా వారి మనస్సులో మరొక ఉద్దేశమే ఉండదు. ఇతరులు గాని, వారి భాగసామ్యులు గాని వారి అస్థికి వారసులు కాకుడదనే ఆలోచనయే అధికుల హృదయాలలో ఉండును. ఇలాంటి ఆలోచనలతో ధర్మము పూర్తిగా భ్రష్టుపడుతుంది. అందుకే కేవలం ధార్మిక సేవకులుగా తీర్చిదిద్దడం కోసమే సంతానంను ఆశించవలెను. "

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 381-382)

తమ పిల్లలకు ధర్మము వైపు శ్రద్ధ కలుగుటకు వాఖ్ఫీనె నౌ తల్లిదండ్రులు చాలా శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది.

మరల వారిట్లు తెల్పిరి: " ప్రజలు కేవలం ప్రపంచం కోసమే తాపత్రయ పడడంను మనము చూస్తుంటాము. ప్రాపంచిక ప్రేమ వారిని ఈ విధముగా చేయిస్తుంది. దేవుని కోసం వారు ఏమి చేయరు. ఒకవేళ సంతానంను కోరుకున్నచో వజ్అల్నా లిల్ ముత్తఖీన ఇమామ ను దృష్టిలో ఉంచుకొని సంతానము కోసం దుఆ చేయాలి. కల్గే సంతానం ఇస్లాంను అభివృద్ధి పథంలో నడిపించు వారిగా తీర్చిదిద్దమని దుఆ చేయగలరు. ఇలాంటి పవిత్రమైన ఆలోచనలు ఉన్నప్పుడే అల్లాహ్ తాలా హజ్రత్ జకరియ్యా అలైహిస్సలాంకు ఇచ్చినటు వంటి సంతానంను ఇచ్చుటకు సిద్ధముగా ఉండును. కాని అధికులు వారి తోటలను, వారి సంపదను ఇతరుల నుండి కాపాడుకొనుటకు మాత్రమే వారసత్వం కావాలని కోరుకోవడంను మనము చూస్తుంటాము. కాని అతడు మరణించిన తరువాత అతని మిత్రువులు, శత్రువులు, తనవారు, పరాయి వారు అందరు ఒకే విధముగా ప్రవర్తించెదరనే విషయమును వారు గుర్తించలేక పోవుచున్నారు."

(మల్ఫూజాత్ సంపుటి 6 పుట, 351-352)

సాధారణ ముస్లింలలో ఈ విషయమును మనము అధికముగా చూడవచ్చును. అందుకోసమే వారు కుమారుడు జన్మించాలని ఎంతో శ్రద్ధను కనబర్చేదరు. కుమారుడు జన్మించగానే వారు తమ ఆస్థిలో నుండి వారి సోదరీమణులకు, వారి తల్లి దండ్రులకు, వారి కుమార్తేలకు ఆస్థిలో వాట ఇవ్వకుండా ఆస్థి మొత్తమును కుమారునికే కట్టబెట్టెదరు. ఇది ఇస్లాం బోధనలకు విరుద్ధమైన చర్య. ఆ తరువాత ఆ కుమారులు వారి సంపదను వృధాగా ఖర్చు చేస్తుంటారు. ప్రపంచములో మనము ఇలాంటి విషయాలను గూర్చి వింటూనే ఉంటాము. నేడు కూడ ఇలానే జరుగుచున్నది.

మొత్తానికి నేను ముందే తెల్పినట్లుగా, గతంలో కూడ తెల్పినట్లుగా వాఖ్ఫీనే నౌ తల్లి దండ్రులు తమ పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. వారు యుక్త వయస్సుకు చేరిన తరువాత కూడ ప్రపంచముపై ధార్మికతకు ప్రాధాన్యతనే ఇవ్వాలని వారి కోసం దుఆ చేయాలి. ధార్మిక సేవ కొరకు తమను తాము అంకితం చేసుకోవాలి. వఖ్ఫే నౌ టైటిల్ తగిలించుకొని యుక్త వయస్సుకు చేరుకున్న తరువాత మేము మాకు ఇష్టమొచ్చిన ఉధ్యోగమే చేస్తామని సమాధానం ఇవ్వకూడదు. వాఖ్ఫీనే నౌ విద్యార్థులు ముందుగా వారి అవసరం జమాఅత్‌కు ఉన్నదా? లేదా? అని తెలుసుకోవాలి. ఒకవేళ జమాఅత్ వారిని ప్రస్థుతం తమకు నచ్చిన ఉధ్యోగం చేసుకొమ్మని అనుమతించినచో వారు చేసుకోవచ్చును. కాని అనుమతి నివ్వనిచో స్వచ్ఛందముగా తమ వాగ్దానమును నిలబెట్టుకొనుటకు, తమ తల్లి దండ్రుల వాగ్దానాలను పూర్తి చేయుట కొరకు తమను తాము అంకితం చేసుకోవలెను.

ప్రపంచముపై ధార్మికతకు ప్రాధాన్యం ఇచ్చే సంతానం కావాలని, తమ తల్లి దండ్రుల గౌరవమును, తమ తాత ముత్తాతల గౌరవమును నిలబెట్టు, కాపాడు సంతానం కావాలని దుఆలు చేయవలెను. అనేకుల తా ముత్తాతలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. అలాంటప్పుడు కేవలం వారి సంతానమని చెప్పుకోవడంతో సరిపోదు. ఈ విషయమును పెద్దలు ఎంతో గర్వముగా చెప్పుకుంటారు. ఇది కూడ మంచి పద్ధతియే. కాని వారు ఆచరించిన సత్కార్యములను కొనసాగించి చూపినప్పుడు గర్వించాలి. కేవలం సంతానం అని చెప్పుకోవడంలో ఏం ప్రయోజనం ఉండదు. అందుకే తల్లి దండ్రులు తమ పిల్లలు తాము ఆచరించునటువంటి సత్కార్యములను కొనసాగించునట్లు, వారి పూర్వీకుల సత్కార్యములను కూడ ఆచరించుటకు తగిన స్థోమతను కల్పించుమని అల్లాహ్ తాలాతో దుఆ చేయాలి. ఈ దుఆలు చేసినప్పుడు తల్లి దండ్రులు కూడ వారి పూర్వీకుల సత్కార్యములను కొనసాగిస్తున్నామా? లేదా? అని చూసుకొందురు. కావున తమను తాము పరీక్షించుకుంటూ తమ చివరి క్షణాల వరకు తమ సంతానము సన్మార్గమును, సత్కార్యములను అవలంభించాలని దుఆలు చేస్తుండాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా ఉపదేశించిరి: ఒక చోట స్థిరముగా ఉండకుండా, సత్కార్యములో ఎల్లప్పుడు ముందుండే వారికి అల్లాహ్ తాలా సహాయ సహకారములు లభించును. వారి అంతిమ ఫలితము కూడ పుణ్య ఫలమగును. తమ కోసం, తమ భార్య పిల్లల కోసం క్రమం తప్పకుండా దుఆ చేస్తుండాలి.

మరల వారు ఇట్లు ఉపదేశించిరి: " తమ సంతానం కోసం శ్రేష్టమైన, గుణపాఠం నేర్పు ఆచరణ ఏమిటనగా ముందుగా తల్లి దండ్రులు తమను తాము స్వయముగా సంస్కరించుకోవడం. ఒకవేళ మీరు ఉన్నతమైన ధార్మిక వేత్తలుగా, నిష్టాపరులుగా మార్చుకొని దేవుని ప్రీతిని పొందినచో అల్లాహ్ తాలా మీ సంతానంతో కూడ శ్రేష్టముగానే వ్యవహరించునని విశ్వసించ వచ్చును. పవిత్ర ఖుర్ఆన్‌లో ఖిజర్ మరియు మూసా అలైహిముస్సలాముల ఒక కథనము గలదు. వారిరువురు ఒక అనాథ బాలల గోడను నిర్మించిరి. ఈ విషయమును అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. **వకాన అబూహుమా సాలిహన్** (ఖాఅఫ్: 83) వారి తండ్రి ఎంతో సత్పురుషుడు. ఇక్కడ ఆ అనాథలు ఎలాంటి వారని ప్రస్తావించలేదు. కావున ఈ లక్ష్యమును దృష్టియందుంచుకొనుము. తమ సంతానం కూడ సత్పురుషులుగా మారవలెనని ఎల్లప్పుడు దుఆ చేయగలరు. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 110)

ఈ ప్రాథమిక సూత్రము వైపు పదే పదే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించారు. తల్లిదండ్రుల తమ ఆచరణ, పిల్లల సంస్కరణ పట్ల ఎంతో కీలక పాత్ర పోషించును. మనలోని ప్రతి ఒక్కరు తమ సంతానము కొరకు ఆదర్శముగా నిలువవలెను. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చు ప్రతిజ్ఞను పూర్తి చేయువారమగుటకు అల్లాహ్ తాలా అనుగ్రహించు గాక! ఇతలరు వైపు చూచే అలవాటు కొందరి కుండును కనుక ఇతరులు ఎలా యున్నారని ఇతరుల వైపు చూచే బదులు తమ సంస్కరణ పట్ల శ్రద్ధ చూపవలెను. అప్పుడే మనము పుణ్య సంతానము ముందుకు నడిపించగలము. నిష్టాపరతపై నడుచువారగుదుము గాక! తమ సంతానము కొరకు శాశ్వతముగా దుఆలు చేయువారగుదుము గాక! అల్లాహ్ తాలా మన సంతానమును సదా మన కొరకు మనశ్శాంతిగా మార్చును గాక! అనంతరం ఈ పరంపంర ముమ్ముందుకు కొనసాగును గాక! (ఆమీన్)

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

## అనాథ ఆశ్రమంలో దుస్తువుల పంపిణి.

అల్ హందులిల్లాహ్, దివి: జూన్ 17, 2017న ఖమ్మం జిల్లాలో గల ప్రముఖ అనాథ ఆశ్రమం "అన్నం ఫౌండేషన్" లో గల అనాథలు, నిస్సహాయులు, అభాగ్యుల మధ్య అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ బృంధం దుస్తువుల పంపిణి కార్యక్రమము చేపట్టినది. కార్యక్రమము ప్రకారం, ఖమ్మం జిల్లా అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ అధ్యక్షులు షేక్ మహబూబ్ గారి ఆధ్వర్యంలో ఒక బృంధం జిల్లాలో గల ప్రముఖ అనాథ ఆశ్రమం అన్నం ఫౌండేషన్‌కు చేరుకొని, తమ వెంట తెచ్చిన 200ల జతల దుస్తువులను ఆశ్రమంలో ఉన్నటు వంటి 80 మంది అనాథల మధ్య పంపిణి చేయడం జరిగినది. మానవత దృక్పతంతో చేసిన ఈ సహాయంను చూసి ఆశ్రమ నిర్వాహకులు, అనాథలు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయమై అన్నం ఫౌండేషన్ నిర్వాహకుడు మాట్లాడుతూ "మా ఆశ్రమంనకు ముస్లిం సోదరులు రావడం ఇదే తొలిసారి. మీరు మా అవసరాలను గుర్తించి, మాకు సహాయం అందించుటకు ముందుకు వచ్చినందుకు మాకు ఎంతో ఆనందముగా ఉన్నది. ఇందుకు మేము హృదయ పూర్వకముగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము'' అని తెల్పిరి. ఈ కార్యక్రమములో భాగముగా ఆశ్రమ నిర్వాహకులకు, కార్యకర్తలకు జమాఅత్‌ను గూర్చి సంక్షిప్తముగా పరిచయం చేస్తూ, హ్యుమానిటి ఫస్ట్ ద్వారా ప్రపంచ నలుమూలలో జమాఅత్ చేయుచున్న సేవలను గూర్చి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమములో నాతో పాటు జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ గారు, జిల్లా అహ్మదియ్యా జమాఅత్ యువజన నాయకులు షేక్ ఇస్మాయిల్ గారు, జిల్లా అహ్మదియ్యా జమాఅత్ యువజన ఉప నాయకులు షేక్ హుస్సేన్ గారు, అదే విధముగా షేక్ హుస్సేన్ ముఅల్లిమ్ క్యాప్టెన్ బంజర గారు, షేక్ బాబర్ అహ్మద్ ముఅల్లిమ్ కప్పల బంధం గారు పాల్గొన్నారు.

అల్లాహ్ తాలా మా ఈ సేవలను ఆమోదిస్తూ, రాబోవు రోజులలో అధికముగా సేవ చేయు భాగ్యమును కల్పించు గాకా!, అంతేగాకా ఈ సత్కార్యములో పాలు పంచుకున్న జమాఅత్ సభ్యులందరి ధన, మాన, ప్రాణలను వృద్ధి చేయుగాకా!. (ఆమీన్) ఇట్లు

**షబ్బీర్ అహ్మద్ యాఖూబ్,**

**ముభల్లిఘ్ ఇంచార్జ్, జిల్లా ఖమ్మం, నల్గొండ.**

## బిస్మిల్లా వేడుక

దివి: జూన్ 16, 2017న జమాఅత్ అహ్మదియ్యా క్యాప్టెన్ బంజర, జిల్లా ఖమ్మంలో షేక్ నాగుల్ మీరా, సదర్ జమాఅత్ క్యాప్టెన్ బంజర గారి ఆధ్వర్యంలో బిస్మిల్లా వేడుకను ఘనంగా నిర్వహించడమైనది. ఈ వేడుక అసర్ నమాజ్ తరువాత ప్రారంభించగా, ఈ వేడుకకు షేక్ నాగుల్ మీరా గారు అధ్యక్షత వహించిరి. పవిత్ర ఖుర్ఆన్ పఠనము, నజమ్ చదువి వినిపించిన తరువాత కార్యక్రమములో భాగంగా వఖ్ఫే నౌ చిన్నారులైన చి॥ ముహమ్మద్ దానిష్ అహ్మద్, చి॥ అతా ఉస్సలాము, చి॥సౌ॥ అదీబా హుస్సేన్ లకు పవిత్ర ఖుర్ఆన్ పఠనమును నేర్పడం ప్రారంభించడం జరిగినది. ఆ తదుపరి ఈ వేడుకకు హజరైన వారిని ఉద్దేశించి గౌ॥ ముహమ్మద్ హుస్సేన్ ముఅల్లిమ్ క్యాప్టెన్ బంజర గారు పవిత్ర ఖుర్ఆన్ ప్రాముఖ్యతను, విశిష్టతలను గూర్చి సంక్షిప్తముగా ఉపన్యసించిరి. అధ్యక్షుల వారు ఉపన్యసిస్తూ, కేవలం బాలబాలికలే గాకుండ యుక్త వయస్సు, పెద్ద వయస్సుకు వచ్చిన వారు కూడ పవిత్ర ఖుర్ఆన్ పఠనమును నేర్చుకొనుటకు ముందుకు రావలెనని ప్రోత్సహించడం జరిగినది. దుఆతో ఈ వేడుక ముగియగా, వేడుకకు విచ్చేసిన వారందరి మధ్య, మిఠాయి పంచిపెట్టడం జరిగినది.

ఈ చిన్నారులు త్వరగా పవిత్ర ఖుర్ఆన్ పఠనమును పూర్తి చేసి, అనువాదమును కూడ నేర్చుకొనుటకు మరియు జమాఅత్ సేవకై తమ తల్లి దండ్రులు చేసిన వాగ్దానములపై నిలుస్తూ, వాటిని నెరవేర్చు భాగ్యము లభించుటకు పాఠకులు ప్రత్యేకముగా దుఆలు చేయగలరు.

ఇట్లు

**షబ్బీర్ అహ్మద్ యాఖూబ్**

**ముభల్లిఘ్ ఇంచార్జ్, జిల్లా ఖమ్మం, నల్గొండ.**

## అన్సారుల్లాహ్ వార్షిక జిల్లా ఇజ్తిమా, తూర్పు గోదావరి.

దివి: జులై 16, 2017న ఆదివారము రోజున జమాఅత్ అహ్మదియ్యా వంగలపూడి, తూర్పు గోదావరి జిల్లాలో అన్సారుల్లాహ్ వార్షిక ఇజ్తిమా ను ఘనంగా నిర్వహించడం జరిగినది. తహజ్జుద్ నమాజ్‌తో ఈ సమావేశమును ప్రారంభించగా, ఫజర్ నమాజ్ తరువాత పవిత్ర ఖుర్ఆన్ బోధన చేయడమైనది, తదుపరి వార్షిక ఇజ్తిమాలో పాల్గొనుటకు ఒక రోజు ముందుగానే విచ్చేసిన జిల్లాకు చెందిన అన్సారులు పవిత్ర ఖుర్ఆన్ పఠనం చేసి, వారి వయస్సు కనుగుణంగా వివిధ క్రీడలలో పాలుపంచుకొనిరి. అల్పహారం తరువాత ఉదయం 11 గం॥లకు ఇజ్తిమ ప్రారంభోత్సవ కార్యక్రమమును ఏర్పాటు చేయడమైనది.

ఈ కార్యక్రమానికి ముహమ్మద్ మహబూబ్ అలీ, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు మరియు జిలా అన్సారుల్లా నిర్వాహకుల వారు అధ్యక్షత వహించగా, గౌ॥ ఎం.ఏ జాఫర్ ఖాన్ ముభల్లిఘ్ సికింద్రాబాద్ గారు, ముఖ్య అతిథిగా మరియు మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ ప్రతినిధిగా ఈ కార్యక్రమానికి హాజరైనారు. గౌ॥ ముహమ్మద్ అక్బర్ ముఅల్లిమ్ వంగలపూడి గారి ఖుర్ఆన్ పఠనం మరియు అనువాదముతో ఈ కార్యక్రమము ప్రారంభము కాగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.ఏ జాఫర్ ఖాన్ గారు సభికులతో అన్సారుల్లాహ్ ప్రతిజ్ఞను చేయించి, మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ అధ్యక్షుల వారి సందేశమును చదువి వినిపించిరి.ఆ తదుపరి గౌ॥ ముహమ్మద్ లుక్మాన్ ముఅల్లిమ్ గారు మధుర స్వరంతో నజంను ఆలాపించగా, తూర్పు గోదావరి జిల్లాకు ఇంచార్జ్ ముభల్లిఘ్‌గా బాధ్యతలు చేపట్టుచున్న ఈ భవదీయుడు అన్సారుల్లాహ్ బాధ్యతలను గూర్చి సంక్షిప్తముగా ఉపన్యసించెను. ఆ తరువాత గౌ॥ సిరాజ్ అహ్మద్ గారు ఇంచార్జ్ ముభల్లిఘ్, పశ్చిమ గోదావరి జిల్లా. గౌ॥ మునవ్వర్ మస్తాన్ గారు ఇంచార్జ్ ముభల్లిఘ్, కృష్ణా జిల్లా గార్లు వివిధ అంశాలపై ఉపన్యసించగా, ముహమ్మద్ మీరా మొహిద్దీన్ సెక్రటరి తాలిముల్ ఖుర్ఆన్ గారు జమాఅత్‌లో అన్సారుల్లా ప్రాముఖ్యతను గూర్చి ఉసన్యసించిరి. సభ అధ్యక్షుల వారు సమావేశ ఉద్ధేశములను, ప్రయోజనములను గూర్చి సభికులకు వివరించి, దుఆ చేయించడంతో ప్రారంభోత్సవ కార్యక్రమము ముగింపుకు చేరుకుంది.

సమావేశంలో పాల్గొన్న అన్సారుల మధ్య ధార్మిక పరిజ్ఞాన పోటిలు నిర్వహించగా అనేకులు పవిత్ర ఖుర్ఆన్ పఠనము, నజం, ఉసన్యాసము, అజాన్ వంటి మౌఖిక పోటిలలో పాల్గొని ప్రథమ, ద్వితియ, తృతియ బహుమతులను గెలుచుకున్నారు.

జొహర్, అసర్ నమాజ్‌ల అనంతరం సమావేశానికి విచ్చేసిన సభికులందరికి భోజన ఏర్పాట్లు చేయడమైనది. కొంత విరామం తరువాత ఇజ్తిమా యొక్క ముగింపు కార్యక్రమమును నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం.ఏ జాఫర్ ఖాన్ గారు అధ్యక్షత వహించిరి. ఈ కార్యక్రమము గౌ॥ మీరా మొహియొద్దిన్ గారి ఖుర్ఆన్ పఠనము, అనువాదముతో ప్రారంభము కాగా, పెనుగొండ సూఫి గారు నజంను ఆలాపించిరి. ఆ తరువాత గౌ॥ ఆనీ అహ్మద్ గారు, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు మరియు గౌ॥ ముహమ్మద్ మహబూబ్ అలీ గారు, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుల వారు, గౌ॥ షబ్బీర్ అహ్మద్ యాఖూబ్ గారు, ముభల్లిఘ్ ఇంచార్జ్, జిల్లా ఖమ్మం, నల్గొండ ఉపన్యసించిన పిదప వివిధ పోటిలలో బహుమతులు గెలుచున్న వారికి అతిథుల చేతుల మీదుగా బహుమానములు అందజేయడం జరిగినది. ఆ తరువాత సభ అధ్యక్షులు దుఆ చేయించగా అన్సారుల్లాహ్ వార్షిక జిల్లా ఇజ్తిమా ముంగిపునకు చేరుకుంది.

ఈ ఇజ్తిమాలో జిల్లాకు చేందిన అన్ని జమాఅత్‌ల నుండి సుమారు 100 మంది అన్సారులతో పాటు వంగల పూడికి జమాఅత్‌కు చెందిన పిల్లలు పెద్దలు కూడ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అల్లాహ్ తాలా జిల్లాకు చెందిన అన్సారులకు తమ బాధ్యతలను గుర్తించు భాగ్యము కల్గించుగాకా!, జమాఅత్ వ్యవస్థతో, ఖిలాఫత్ వ్యవస్థతో ముడిపడి ఉంటూ జమాఅత్ అభివృద్ధికి పాటు పడునట్లు తీర్చిదిద్దుగాకా!. (ఆమీన్)

దుఆలు కోరుచూ

**షేక్ సిలార్ అహ్మద్,**

**ఇంచార్జ్ ముభల్లిఘ్, తూర్పు గోదావరి జిల్లా.**

( 16 పేజి తరువాత)

దీని గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యద హుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. "స్త్రీలపై ఇస్లాం ఏ ఆంక్షలు విధించునో లేదా కొన్ని ఆదేశములకు బాధ్యులుగా చేయునో, వాటిలో ఒకటి వారి గౌరవము, మర్యాద, సభ్యతను ఏర్పరచును. స్త్రీ పురుషుల సమీప బంధవులైనను నిర్లజ్జ సమావేశములు యున్న చోట పీడనము తప్ప మరేమి లేదను విషయమును మీరు గమనించవచ్చును. స్త్రీ స్వతంత్రతను కాలరాసినట్లేనని దీనికి పశ్చిమము పేరు పెట్టవచ్చును. మీరు సంయుక్తముగా ఇట్లనగలరు. ఈ నిర్లజ్జతయే మీ స్వతంత్రత అయినచో ఈ స్వతంత్రతపై వెయ్యి శాపములు. మీరు మీ గౌరవములను రక్షించదలచుకున్నచో, తమ మర్యాదలను స్థాపించదలచుకున్నచో రండి! ఈ అందమైన బోధనను అనుసరించుము".

**(ఖితాబ్ జల్సు సాలానా జర్మని 2003)**

గౌ॥ పాఠకులారా!

ఇస్లాం బోధన ఇమామ్ విధేయత చుట్టు తిరుగునందున మనము అల్లాహ్, అతని ప్రవక్తను ప్రేమించువారైనప్పుడే మనమీ అందమైన బోధనను పాటించవచ్చును. సంపూర్ణ విధేయత వహించు విశ్వాసమే అల్లాహ్ తఆలా ఆస్థానములో ఆమోదించబడునని అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో తెలిపెను. అల్లాహ్, అతని ప్రవక్త, వారి ఉత్తరాధికారుల సంపూర్ణ విధేయత వహించనిదే ఏ వ్యక్తి కూడ మోక్షము పొందలేదు. విధేయత అనురాగము వలన కలుగును.

మొదటి కాలపు స్త్రీలు అల్లాహ్, హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో ఏ వస్తువును లెక్క చేసేవారు కాదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిక్షణ ఫలితముగా అల్లాహ్ అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధేయతే అసలు విషయమని వారిలో నమ్మకము కలిగెను. అందుకే వారితో వారు తెగని విశ్వసనీయత బంధమును ఏర్పరచుకొనిరి. తమ ప్రతి సంతోషము, దుఃఖమును వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికితో జోడించుకొనిరి.

సమయభావం వలన ఒక్క ఉదాహరణ మాత్రమే ప్రస్తావింతును. ఇది ఉహద్ యుద్ధపు సంఘటన.

"ఉహద్ నుండి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వస్తుండగా తన సోదరుడు ఈ యుద్ధములో మృతి చెందిన ఒక అన్సారి మేము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను సురక్షితముగా మదీనాకు తీసుకు పోతున్నామనే గర్వముతో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గుర్రపు తాడును పట్టుకొని వచ్చుచుండెను. వారు మదీనా ద్వారము వరకు చేరుకోగా అక్కడ ఒక స్త్రీ నిలబడి యుండెను. ఓ రసూలుల్లాహ్! నా తల్లి అని ఆ అన్సారి అనిరి. ఆమె ఒక వృద్ధురాలు, ఆమె కుమారుడు యుద్ధములో మరణించినందున ఆమెకు తీవ్ర బాధ కలిగినది, ఆమెను మీరు ఓదార్చగలరని వారి అర్థముండెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దగ్గరికి రాగానే అమ్మా! నీ కుమారుడు ఈ యుద్ధంలో మరణించెనని వారనిరి. ఆమె చూపు తక్కువుండెను. నాకు ఎక్కడి నుండి వినబడుచున్నదని ఆమె ఆత్రుతగా అటు ఇటు చూడడం మొదలు పెట్టెను. ఆమె చూపు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మీద పడగానే ఆగిపోయినది. వారిని ఆమె గుర్తు పట్టి ఇట్లనసాగెను. ఓ రసూలుల్లాహ్! మీరు కూడ ఎలా మాట్లాడుచున్నారు. మీరు క్షేమంగా యున్నప్పుడు నా కుమారుని మరణము ప్రస్తావించదగిన విషయము కాదు".

**(అల్ అజ్‌హార్:215)**

గౌ॥ పాఠకులారా! ఈ స్త్రీలలో నిజమైన విశ్వాసము యుండెను. ఇప్పుడీ కాలము అహ్మదియ్య జమాఅత్ చరిత్రలో కూడ మొదటి కాలపు స్త్రీల త్యాగములను గుర్తు చేయు విధముగా అల్లాహ్, అతని ప్రవక్త రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో లీనమైన స్త్రీల అనన్య ఉదాహరణలు గలవు. ఇందుకు కూడ ఒక ఉదాహరణను తెలుపుతాను.

ఒక సందర్భమున హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి నకు సేవకుల తీవ్ర అవసరముండెను. గ్రామాలకు వారు సందేశం పంపడం మొదలు పెట్టిరి. ఒక ప్రాంతానికి వారి ప్రతినిధులు వెళ్లి ప్రకటన చేసిరి. అహ్మదీయుల పెద్ద గ్రామమైనను ఎవరు నిలబడలేదు. మరల చెప్పినా ఎవరు నిలబడలేదు. పెద్ద వయస్కురాలైన ఒక వితంతువు యుండెను. ఆమెకు ఒక్కడే కుమారుడుండెను. ఆమె తన గృహము నుండి ఈ దృశ్యమును తొంగి చూచుచుండెను. ఆమెకు ఎంత ఉద్రేకము కలిగినదనగా తన కుమారుని పేరు చెప్పి ఇట్లనెను. అరె! ఓ నా పుత్రుడా! నీవు సమాధానమెందుకివ్వడం లేదు. వర్తమాన ఖలీఫా పిలుపు నీ చెవులలో పడలేదా? బదులుగా అతను నిలబడి నేను సిద్ధముగా యున్నానిన అనెను. ఒక చుక్క పడగానే భారీ వర్షము పడినట్లే యువకులందరు నిలబడి మేము కూడ వస్తామని అనిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లు వ్రాసిరి. నాకీ సమాచారము అందినప్పుడు నేను నా అల్లాహ్‌తో ఒక ప్రార్థన చేసినాను. ఓ నా అల్లాహ్! ఈ వితంతువు తన ఏకైక కుమారున్ని సమర్పించెను. వివాహ వయసు దాటినది. మరల సంతానము కలిగే అవకాశము లేదు. నీ వైభవము, గొప్పతనమును ప్రశంసించుచున్నాను. నీవు త్యాగము తీసుకోదలచినచో నా కుమారులు త్యాగము కావలెను కాని ఈ స్త్రీ కుమారున్ని రక్షించుము".

**(అల్ అజ్‌హార్ సంపుటి 2 భాగము 2 పుట 14)**

గౌ॥ పాఠకులారా! మనము కూడ మన పూర్వ స్త్రీల అడుగుజాడలపై నడుచు విధేయత గొప్ప ఉదాహరణలను నెకొల్పవలెను. వర్తమాన ఖలీఫా పిలుపునకు సమాధానమిచ్చుచు ఇస్లామీ ఆదేశములను సరియైన రీతిలో పాటించవలెను. ఈ కాలములో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి ఉత్తరాధికారులు ఇస్లాం బోధనలను స్పష్టముగా మనకు వివరించినారు. మనము మనలో పవిత్ర మార్పులు కలిగించుకొని ప్రజల కొరకు ఆదర్శముగా కావలెను. తద్వారా ఇతర జాతుల స్త్రీలు అహ్మదీ స్త్రీలను అనుసరింతురు.

చివరలో నేను సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఒక పంక్తిని ప్రవేశ పెట్టి నా ఉపన్యాసమును ముగించెదను. ఇందులో వారు అహ్మదీ తల్లులు, అమ్మాయిలకు వారి బాధ్యతలను సూచించినారు.

హుజూర్ ఇట్లనిరి. "తమ పిల్లలను పర్యవేక్షించుట అహ్మదీ తల్లుల కర్తవ్యము. అనురాగముతో వారికి నచ్చజెప్పుము. మీరు దుష్టత్వమునకు విరుద్ధముగా పని చేయు అహ్మదీ అమ్మాయి లేదా అబ్బాయి అని వారిలో బాల్యము నుండే భావన కలిగించవలెను. యుక్త వయస్సుకు చేరిన అహ్మదీ అమ్మాయిలు కూడ తాము హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌నకు చెందినవారమని గ్రహించవలెను. వారు ఇస్లాం నిజమైన బోధనను మరల ప్రపంచములో ప్రారంభించినారు. మీరు అల్లాహ్, అతని ప్రవక్త ఆదేశములను పాటించినచో మంచిదే. లేనిచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో యుండు లాభమేమిటి. నేటి అమ్మాయిలే రేపటి తల్లులు. ఈ అమ్మాయిలు తమ బాధ్యతను గుర్తించినచో అహ్మదియ్యత్ భావితరాలు సురక్షితమగుచు పోవును.

కనుక ప్రతి అహ్మదీ స్త్రీ తన సమాజులను కూడ రక్షించు వైపు దృష్టి సారించవలెను. తద్వారా అల్లాహ్ శుభములను పొందువారగుదురు, పాపముల నుండి దూరముండువారగుదురు. మీరిలా చేసినచో మీ సంతానము కూడ సురక్షితముగా యుండును. మీ గృహములు కూడ అల్లాహ్ శుభములతో నిండిపోవును. ... విప్లవము సృష్టించుటకు కారణమగు స్త్రీలలో మీరు పరిగణించబడుదురు. ఈ ఆధ్యాత్మిక విప్లవమును సృష్టించుటకు కారకులయ్యేందుకు అనుగ్రహించుగాక! ఆమీన్".

**(ఖితాబ్ స్త్రీల జల్సు సాలానా మారిషస్ 2005)**

وآخر دعونا ان الحمد للہ رب العلمین

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 10-17 AUG 2017 Issue No. 32-33

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ముసుగు ధరించు ప్రాముఖ్యత గురించి పవిత్ర ఖుర్ఆన్, హదీసులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, గౌ॥ ఖలీఫాల ఉపదేశములు.

**ఉపన్యాసము : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్,**

**ఉపన్యాసకురాలు:** గౌ॥ బుష్రా పాషా, మాజీ సదర్ లజ్న ఇమాఇల్లాహ్ భారత్, ఖాదియాన్

(చివరి భాగం)

ఒక హదీస్‌లో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలలైహి వసల్లం నమాజ్‌ను గూర్చి ఈ విధముగా పదేశించినట్లు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ రజి తెలిపిరి. ఒక స్త్రీ ఐదు పూటల నమాజ్ చదివినప్పుడు, రమజాన్ ఉపవాసములను పాటించినప్పుడు తన శీలమును కాపాడుకొనును. తన భర్త పట్ల విధేయత వహించినచో నీవు కోరిన ద్వారము నుండి స్వర్గములోకి ప్రవేశించమని అనబడును.

**(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ అల్ అషరతుల్ ముబష్షిరహ్ బిల్‌జన్నతి)**

గౌ॥ పాఠకులారా!

నేటి ఈ అభివృద్ధి చెందిన కాలము టెలివిజన్, మొబైల్, ఇంటర్నెట్ యుగము. తద్వారా కొన్ని పాపములు, నిర్లజ్జతలు గృహములలో ప్రవేశించుచున్నవి. పశ్చిమ దేశాలను అనుసరించుచున్నారు. నగ్నత, నిర్లజ్జతను ఆధునిక భావమని భావించుచున్నారు. ఇస్లామీయ ఆదేశమైన ముసుగును విస్మరించుచున్నారు. పశ్చిమమును అనుసరించుచు అసభ్యతను అవలంభించుచున్నారు. దీని భయంకరమైన ఫలితములు వెలువడుచున్నవి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఈ కాలము ఎటు వంటిదనగా గతములో ముసుగు ఆచారము లేకున్నా ఈ కాలములో తప్పక యుండవలెను. ఎందుకనగా ఇది కలియుగము. భూమిపై పాపము, నేరములు, మద్యపానము రాజ్యమేలుచున్నవి. హృదయములలో నాస్తిక ఆలోచనలు ఏర్పడుచున్నవి. అల్లాహ్ ఆదేశముల వైభవము హృదయముల నుండి మాయమగుచున్నది. నాలుకపై అన్ని యున్నవి. లెక్చర్లు కూడ తికమక, తత్వముతో నిండియున్నవి. కాని హృదయములలో ఆధ్యాత్మికత లేదు".

**(రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 174)**

మరల హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఐరోపా వలె అసభ్యతపై కూడ ప్రజలు పట్టుబట్టుచున్నారు. కాని ఇది ఏమాత్రం సమంజసం కాదు. స్త్రీల స్వతంత్రము, నేరములకు ఇదే పునాది. వీరి ప్రవర్తనల స్థితిని అంచనా వేయుటకు ఎటువంటి స్వతంత్రమును పాటించుచున్నారో చూడుము. ఈ స్వతంత్రము, ముసుగు ధరించ నందు వలన వీరి పవిత్రత, సభ్యత పెరిగినచో మాది పొరపాటని మేము కూడ నమ్మతాము. స్త్రీ పురుషులు యవ్వనములో యుండి స్వతంత్రముగా, ముసుగు లేకుండా యున్నచో వారి సంబంధములు ఎంతో ప్రమాదకరంగా యుండుననుటలో సందేహము లేదు".

(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 104 క్రొత్త ఎడిషన్)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె రహిమాహుల్లాహ్ ఇట్లనిరి.

"స్త్రీ ఉపన్యాసములో ముసుగు అను శీర్షికను నేను ఎన్నుకొన్నాను. ఎందుకనగా ముసుగు లేని విధముగా ప్రపంచములోని అధిక చోట్ల ముసుగు మాయమగుచున్నట్లు నేను భావించినాను. దీని ఫలితముగా అతి భయంకరమైన వినాశనములు జాతి ముందట నిలబడి కనులు తెరిచి చూస్తున్నాయి. తల్లిదండ్రులు తమ ఆచరణరహితము, నిర్లక్ష్యముల వలన తమ భావితరాలను ఒక సామాజిక నరకములోకి నెట్టుచున్నారు. దీనిని పట్టించుకునేవారెవరు లేరు. ఈ పరిస్థితి ప్రపంచమంతటా ఎంత తీవ్రతరమగుచున్నదనగా అహ్మదీయులు వెంటనే ఇస్లాంను రక్షించు పతాకమును తమ చేతిలో తీసుకొననిచో సమస్య హద్దులు దాటిపోవునని నేను భావించినాను".

**(ఖితాబాతె తాహిర్ ప్రథమ సంపుటి పుట 361)**

ముసుగు ప్రాముఖ్యత గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. "ముసుగు ప్రాముఖ్యతను గ్రహించని వారింకా చాలా మంది యున్నారు. ఇస్లాం అహ్మదియ్యత్ ప్రగతి కొరకు ముసుగు మాత్రమే కారణమా అని ఒకరందురు. ఇస్లాం ప్రగతి ముసుగుపైనే ఆధారపడియున్నదా? ఇవన్ని వృథా మాటలు, పాత మాటలు, వీటిని పట్టించుకోవద్దు, కాలముతో పాటు నడవవలెనని చాలా మంది అంటారు. కాని జమాఅత్‌లో ఇటువంటి వారి సంఖ్య చాలా అరుదుగా యున్నది. అయినను కాలముతో పాటు కొట్టుకుపోయే భయముతో హృదయములో ఆందోళన కలుగును. ఈ సాధారణ విషయమును కూడ సాధారణముగా భావించకూడదు.

ఇటువంటి వారికి నేనిచ్చు ఏకైక సమాధానమేమనగా ఏ పనిని చేయాలో, చేయకూడదో అల్లాహ్ తఆలా మనకు ఆదేశమిచ్చెను. ఈ సంపూర్ణ, పరిపూర్ణ పుస్తకములో దీని గురించి ఆదేశములు వచ్చినవి. ఏ ఆదేశములు, నివారణల గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు తెలిపినారో అదే సరియైన ఇస్లాం. కనుక ఇప్పుడు ఇస్లాం అహ్మదియ్యత్ ప్రగతి దీనితోనే ముడిపడియున్నది. దీనిని చిన్నదిగా భావించినా లేక భావించకపోయినా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అల్లాహ్ తఆలా అవతరింపజేసిన ఇది అంతిమ శాసన పుస్తకము. దీని బోధన ఎన్నడు పనికిరాని, కాలం చెల్లినదిగా కాజాలదు. కనుక ఎవరి హృదయములోనైన ఇటువంటి ఆలోచనలు వచ్చినచో వారు తమ సంస్కరణకు ప్రయత్నించవలెను, క్షమాపణలు యాచించవలెను".

**(ఖుత్బా జుమా 30 జనవరి 2004)**

పాఠకులారా! పాశ్చాత్య నాగరికతకు ప్రభావితులైన స్త్రీలను మనము ఈ ఇస్లాం అందమైన బోధన వైపు ఆహ్వానించవలెను. ఇస్లాం స్త్రీని ముసుగులో యుంచినచో ఆమె హుక్కులను కూడ రక్షించెను, సమాజములో ఆమె గౌరవమును స్థాపించెనని వారికి స్పష్టముగా చెప్పవలెను. కనుక మనము ఎటువంటి మనోవేదనకు కు గురి కావలసిన అవసరం లేదు.

**( 15 వ పేజిలో చదువుము)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz